స్థాపితం 1925 రిజిస్టర్డు నెం. H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 317 :: హైద్రాబాద్ 19-12-1960 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు ... రు. 27/-
అర్ధ సంవత్సరమునకు ... రు. 14/-
మూడు నెలలకు ... రు. 7/-
ఒక పత్రిక వెల 7 నయా పైసలు.
మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

71 మంది టీచర్లకు రాష్ట్రపతి సత్కారం

న్యూఢిల్లీ, డిసెం 18

దేశానికి గణనీయమైన సేవచేసిన 71 మంది ఉపాధ్యాయులను గురువారంనాడు విజ్ఞాన భవన్‌లో రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా సత్కరిస్తారు వారికి ఒక సనదు రు. 100 నగదు బహూకరింపబడుతాయి.

అన్ని రాష్ట్రాలలోని ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలనుండి యీ సత్కారానికి అర్హులైన ఉపాధ్యాయులను ఎన్నుకున్నారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికా రచన

ప్రధానినెహ్రూ తదితర అగ్రనాయకులకు అప్పగింత: జనవరి 3 న కార్యవరం పరిశీలన

న్యూఢిల్లీ, డిసెం 18

1962 సాధారణ ఎన్నికల నిమిత్తం ఎన్నికల ప్రణాళికను తయారు చేసే బాధ్యతను కాంగ్రెసు కార్యవర్గం ప్రధాని నెహ్రూ తదితర ముఖ్య నాయకులపై ఉంచింది.

ఢిల్లీలో కలియడానికి అవకాశము ఉన్న యీ నాయకులు అంశాలలోచించి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను తయారు చేసి, జనవరి 3న జరిగే కార్యవర్గ సమావేశంలో ప్రతిపాదించాల్సిందిగా యీవేళ కార్యవర్గము కోరింది. భావనగర్ కాంగ్రెస్ మహాసభల ఏర్పాట్ల నిమిత్తం నిన్న, నేడు జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో అధికార తీర్మానాలు స్థూలముగా పరిశీలింపబడ్డాయి ప్లానింగ్, అంతర్జాతీయ వ్యవహారాలు, పంచాయతులు, దేశాంతరంగిక పరిస్థితులను గురించిన ముసాయిదా తీర్మానాలు జనవరి 3న జరిగే కార్యవర్గ సమావేశంలో నిర్ధారింపబడుతాయి.

కాంగ్రెసు విషయ నిర్ణయ సభ సర్దార్ నగర్ (మహాసభల ప్రదేశానికి ఉంచిన పేరు) లో జనవరి 4, 5, 6 తేదీల్లో జరుగుతుంది. జనవరి 6 సాయింత్రం బహిరంగ సభ జరుగుతుంది.

.....

జపాన్ - పాకిస్థాన్ ఒప్పందం

ఐదేళ్ళపాటు అమలు

టోకియో, డిసెం 18

జపాన్, పాకిస్థాన్ దేశాలమధ్య యీ రాత్రి స్నేహ, వాణిజ్య ఒప్పందముపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ఐదేళ్ళపాటు అమల్లో ఉంటుంది.

ఒప్పందంమీద పాకిస్థాన్ అధ్యక్షుడు ఫీల్డు మార్షల్ అయూబ్ ఖాన్, జపాన్ ప్రధాని హయాటో ఇకెడాలు సంతకాలుంచారు. జపాన్ విదేశాంగమంత్రి జెంటారో కొసాకా కూడా సంతకం చేశారు.

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ బెంగుళూరు ఆగమనం

బెంగుళూరు, డిసెం 18

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ప్రత్యేక వైకాంట్ విమానంలో నాగపూర్ నుండి యీ సాయింత్రం బెంగుళూరు చేరారు.

మూడు దినాల గుజరాత్ ప్రాంత పర్యటన ముగించుకొని ఆయన యీ ఉదయమే అహ్మదాబాద్ నుండి నాగపూర్ చేరి, మధ్యాహ్నం అక్కడ బయలుదేరి ఇక్కడికి వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ జత్తి, తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు. హిందూస్థాన్ విమానాశ్రయములో అరగంట గడిపి, తేనీరు సేవించి శ్రీ జత్తితో సహా డా॥ ప్రసాద్ విమానంలో మైసూరు వెళ్ళారు.

రేపు డా॥ప్రసాద్ ఖేడ్డా ప్రాంతానికి వెళ్లి మూడు గంటలపాటు అక్కడి అరణ్యాల్లో ఏనుగుల్ని పట్టుకోడానికి సాగిస్తున్న కార్యక్రమాల్ని తిలకిస్తారు. 20 వ తేదీన మెర్కారా వెళ్తారు. 21 న బెంగుళూరు తిరిగి వచ్చి రాజ్ భవన్ లో పంచాయత్ రాజ్‌కు లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరుపుతారు.

ఆయన గురువారం ఉదయము ఢిల్లీకి ప్రయాణమౌతారు.

చిక్కడపల్లిలో కుటుంబ నియంత్రణ క్లినిక్

లేబర్ కమిషనరుచే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, డిసెం 18

చిక్కడపల్లిలోని జవహర్‌నగర్ కాలనీలోని కార్మిక సంక్షేమ కేంద్రం వద్ద ఒకకుటుంబ నియంత్రణ క్లినిక్‌కు లేబర్‌కమిషనర్ ఎన్.కె. గురుస్వామి ప్రారంభోత్సవం చేశారు.

ఇది ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణసంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినది. కుటుంబనియంత్రణ దేశ సంక్షేమానికి సంబంధించినదని అందువల్ల దీని అవశ్యకత అధికమని శ్రీ గురుస్వామి తెలిపారు. ఆర్. టి. సి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గురుప్రసాద్ ముషీరాబాదులో ఒక ఆర్. టి. సి. క్వార్టర్‌ను కుటుంబనియంత్రణ క్లినికును పెట్టడానికి ఇస్తామన్నారు. ఇది ఆర్.టి.సి. ఉద్యోగ బృందానికి సేవ చేయగలదు.

బల్గేరియన్ రాజధానిలో నక్షత్రవేధశాల

కొత్త ఢిల్లీ, డిసెంబరు 18

బల్గేరియా రాజధాని సోఫియాలో త్వరలోనే నక్షత్ర వేధశాల నిర్మించబడుతుంది. ఈవేధశాల కప్పు తెరవవచ్చును. ప్రజలుదానిగుండా వైజ్ఞానిక పరికరాల సాయంతో ఆకాశాన్ని, నక్షత్రాలనూ చూడవచ్చును. ఈనక్షత్ర వేధశాల నిర్మాణానికి సోఫియాపుర పాలక సంఘం ఒక స్థలం కేటాయించింది. ఈవేధశాల అర్ధచంద్రాకృతిలో వుంటుంది. దాని వ్యాస రేఖ 318 అడుగులు, ఎత్తు 17.6 అడుగులువుంటుంది. ఒకేసారి యీవేధశాలలో నాలుగైదువందల మంది మనుషులు పడతారు.

నాల్గవ తరగతి ఉద్యోగుల సభ

నగర మహాసభ ఒకటి జనవరి 25, 26 తేదీలలో జరుగుతుంది. శ్రీ యాకూబ్ అధ్యక్షుడుగా, జైరుద్దీన్ అన్సారీ ఉపాధ్యక్షుడుగా, శ్రీ బి. సుందరరావు కార్యదర్శిగా స్వాగత సమితి ఏర్పాటయింది.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ నూతన కార్యవరం

హైద్రాబాద్, డిసెంబర్ 18

రాష్ట్ర సంగీత నాటక అకాడమి నూతన కార్యవర్గం ఎన్నికలు 16 వ తేదీన జరిగాయి. ఈ ఎన్నికైన కార్యవర్గం మూడేళ్లపాటు పనిచేస్తుంది. నూతన కార్యవర్గానికి ఎన్నికైనవారు వీరు:

శ్రీయుతులు ఆర్. బి. కృష్ణమరాజు (అధ్యక్షులు), డా॥ ఎం. చెన్నారెడ్డి (ఉపాధ్యక్షులు), పసల సూర్యచంద్రరావు (కార్యదర్శి), మామిడిపూడి ఆనందం (సంయుక్త కార్యదర్శి) బి.ఎన్.రెడ్డి, ఎం ఆర్. అప్పారావు, కె. వి.గోపాలస్వామి వింజమూరివరద రాజయ్యంగార్, బందాకనక లింగేశ్వరరావు, బి. కృష్ణంరాజు, ఎ ఆర్. కృష్ణ, నటరాజ రామకృష్ణ, కె. వి. సుబ్బారావు (కార్యవర్గ సభ్యులు). అకాడమీకి కోఆప్టు చేసుకోబడినవారు- తెలంగాణ: ఎం. ఆనందం, పి. ఎస్. ఆర్. అప్పారావు, కె. ఎల్. నరసింహారావు. రాయలసీమ: బి. కృష్ణంరాజు, ఆర్. హనుమంతరావు, జి. వెంకటరెడ్డి. కె. వి. సుబ్బారావు, పి. వి మునిస్వామిశెట్టి. సాహిత్య అకాడమీ ప్రతినిధి: నార్ల వెంకటేశ్వరరావు.

వెనుకబడిన తరగతులవారి సమావేశాలు

హైద్రాబాద్, డిసెం 18

మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇతర వెనుకబడిన తరగతులవారి సమస్యల్ని పరిశీలించే నిమిత్తము తాలూకా వెనుకబడిన తరగతుల కార్యకర్తల సమావేశం 20 వ తేదీ ఉదయం పది గంటలకు షాద్‌నగర్ లో జిల్లా కార్యకర్తల సమావేశం సాయంత్రం 4 గంటలకు మహబూబ్‌నగర్ లో జరుగుతాయని రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న తెలుపుతున్నారు.

అస్సాం అధికారభాషా బిల్లు

రాష్ట్ర గవర్నరు శ్రీసాహె ఆమోదముద్ర

షిల్లాంగ్, డిసెంబర్ 18

అస్సాం గవర్నర్ శ్రీవిష్ణుసాహె అస్సాం అధికారభాషా బిల్లుకు తమ ఆమోదాన్ని తెలిపారు ఈబిల్లురాష్ట్ర అధికార భాషగా అస్సామీని ప్రకటిస్తున్నది ఈబిల్లును అస్సాం శాసనసభ ఆమోదించినది.

అస్సాం రాష్ట్రంలో ప్రభుత్వపు అన్ని కార్యకలాపాలకుగాని లేక కొన్నిటికిగాని అస్సాం భాష ఉపయోగానికి అవకాశాన్ని ఇస్తున్నది. హిందీ ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించేవరకు సెక్రెటేరియట్ స్థాయిలోను వివిధ శాఖాధిపతుల స్థాయిలోను ఇంగ్లీషు చెలామణిలో ఉండగలదు.

ఇథోపియా రాజధానికి చక్రవర్తి తిరిగిరాక

యువరాజు తిరుగుబాటుకు నాయకత్వం వహించలేదట

అదిస్ అబాబా, డిసెంబరు 18

తనపై సైనిక తిరుగుబాటుకు విఫల ప్రయత్నం జరిగిన మూడురోజులకు ఇథోపియా రాజధాని అదిస్ అబాబాకు చక్రవర్తి హెయిలిసెలాసె తిరిగివచ్చాడు.

ఈతనికి యువరాజు అస్ఫావాసెన్ స్వాగతం చెప్పాడు. ఈయువరాజే తొలుత తిరుగుబాటుకు నాయకత్వం వహించాడని చెప్పబడినది.

తొలుత హెయిలీ సెలాసి ఇథియోపియా రాష్ట్రరాజధాని అస్మారాకు వచ్చాడు. అప్పుడు యువరాజు అట్టి తిరుగుబాటుపనికి దిగాడని తనవిశ్వాసమని చక్రవర్తి ప్రకటించాడు సైనిక తిరుగుబాటును ప్రారంభించడానికి విప్లవకారులు యువరాజును నిర్బంధంలోనికి తీసుకొని ఆతనిపేరు వినియోగించుకున్నారని తెలుస్తున్నది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైద్రాబాదు

1961 సం॥ జనవరి 1వ తేదినుండి ఫిబ్రవరి 10వ తేదివరకు

భారత మంత్రాంగములోని వాణిజ్య పరిశ్రమల మంత్రియైన శ్రీ లాల్ బహద్దూరుశాస్త్రి పై ప్రదర్శనమునకు 1961 సం॥ జనవరి 1 వ తేదీన ప్రారంభోత్సవం చేసెదరు.

కుటుంబనియంత్రణ ఆవశ్యకత గుర్తింపు

క్రమంగా పెరుగుతున్నట్లు డా॥ సి. ఆర్. నాయుడు వెల్లడి

హైద్రాబాద్, డిసెం 18

కుటుంబ నియంత్రణకృషి ఇప్పుడు ప్రజారోగ్యశాఖ కార్యక్రమాలలో ఒకటిగా పరిగణించబడుతున్నదనీ ఆ వ్యవహారాలకై ఒక అసిస్టెంటు డైరెక్టరు నియామకం జరిగిందనీ నేడు ఒక నగర సభలో ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా॥ సి. ఆర్. నాయుడు చెప్పారు.

1958 లో 1014 మంది, 1959 లో 1359 మంది, 1960 లో 1442 మంది కుటుంబ నియంత్రణావశ్యకతను గుర్తించి స్టెరిలైజేషన్‌కు లోనయ్యారనికూడా ఆయన తెలిపారు.

కుటుంబ నియంత్రణ:

ముగ్గురి పిల్లల్ని మించితే జరిమానా

కొత్త సమస్యలు పొడమకుండా, నిగ్రహ పద్ధతిని అవలంబించాలని మంత్రి శ్రీ మందుముల అభిప్రాయం

హైద్రాబాద్, డిసెంబరు 18

కుటుంబ నియంత్రణోద్యమ ప్రచారంవల్ల అంతగా ఆశించిన ఫలితాలు లేవు కాబట్టి ముగ్గుర్నిమించి పిల్లల్ని కన్నవారికి జరిమానాలు విధించేట్లు ఏదైనా చట్టం చేయాలని నగర మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ నేడొక సూచన చేశారు.

ఈవేళ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర కుటుంబ నియంత్రణశాఖ ఆధ్వర్యాన బహిరంగ సభ జరుపబడింది. దేశార్థిక పాటవం దెబ్బతింటున్న కారణాన పెరుగుతున్న జనాభా సమస్యను ఏవిధంగానైనా ఎదుర్కోవలసిన ఆవశ్యకతను మేయర్ శ్రీ దుసాజ్ పేర్కొన్నారు. స్టెరిలైజేషన్ కొరకు ముందుకు వస్తినవారికి నగదు బహూకృతికూడా యివ్వవచ్చునని ఆయన అన్నారు.

సమావేశానికి హోం మంత్రి శ్రీ ఎం. నరసింగరావు అధ్యక్షత వహించారు. కుటుంబ నియంత్రణ వల్ల, స్టెరిలైజేషన్ పద్ధతివల్ల దేశములో వైద్యపుష్టి పెరిగి మరణాల సంఖ్య తగ్గుతున్నందువల్ల ముదుసలుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉందనీ, తిగి యిదొక సమస్యగా తయారు కాకుండా చూసుకోవాలనీ అందుకై యీ కుటుంబ నియంత్రణాన్ని నిగ్రహ పద్ధతిలో అనుసరించడము అలవరచుకోవాలనీ శ్రీ నరసింగరావు అన్నారు.

మేయర్ శ్రీ దుసాజ్ కృత్రిమ సాధనాలను ప్రజలు దురుపయోగపరచకుండేందుకు వాటి అమ్మకానికి కొనుబడికి లైసెన్సు పద్ధతి ఉండాలని కూడా భావించారు.

ఎకనమిక్స్ స్కూలు డైరెక్టర్ శ్రీ ఎస్. వి అయ్యర్ మాట్లాడుతూ ప్రజలపై కుటుంబ నియంత్రణను చట్టరీత్యా రుద్దడం, బలవంతాన అమలుపరచడం మంచిది కాదన్నారు. చట్టాల ద్వారా సంఘాన్ని సంస్కరించడం అసాధ్యమని కూడా ఆయన ప్రస్తావించారు. అందువల్ల కుటుంబ నియంత్రణావశ్యకతను గురించి ప్రజలలో విజ్ఞాన పూర్వకమైన ప్రచారం, ప్రబోధం జరపాలని ఆయన అన్నారు.

రాష్ట్రకుటుంబ నియంత్రణ సంఘాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలతా గుప్త కూడా ప్రసంగించారు. ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా॥ సి. ఆర్. నాయుడు ప్రజలలో ఏర్పడిన చైతన్యాన్ని వివరించారు. డా॥ జానకీ సుబ్రహ్మణ్యం నివేదిక సమర్పించారు.

నిన్న నీలోఫర్ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ప్రదర్శనం, ఫిలిం ప్రదర్శనం జరిగాయి. శ్రీమతి ప్రేమలతాగుప్త, జానకీ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

.....

భావనగర్‌లో 15 వేల బాలలచే ప్రధానికి స్వాగతమివ్వ నిర్ణయం

భావనగర్, డిసెం 18

జనవరి మొదటి వారంలో కాంగ్రెస్ సమావేశాల నిమిత్తం శ్రీ శ్రీ నెహ్రూ యిచటికి వచ్చినపుడు దాదాపు 15 వేల బాలలు ప్రధాన మంత్రి నాట్యోత్సవంచుటకు క్యాలీలో పాల్గొంటారు.

జహాంగీర్ మిల్లునకు యెదురుగా నున్న క్రికెట్ మైదానంలో యీ క్యాలీ నిర్వహింపబడుతుంది. వృద్ధ యానందమును కలిగించు దుస్తులు ధరించిన బాలలు ప్రధాన మంత్రికి గులాబి పుష్పములను సమర్పించి రంగురంగుల బెలూన్‌లను ఆకాశంలోకి విడుస్తారట.

భేదాభిప్రాయాలు విరోధాలుగా మారరాదు

విద్యార్థులు సమరసభావాన్ని అలవరుచుకోవాలని ఉపరాష్ట్రపతి సలహా

గోరఖ్‌పూర్, డిసెం 18

[illegible] సహనభావంతో అభిప్రాయాల సహించే మనస్తత్వాన్ని వృద్ధి చేసుకోవాలని భారత ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ విద్యార్థులకు సలహా ఇచ్చారు.

గోరఖ్‌పూర్ విశ్వ విద్యాలయ స్నాతక ప్రసంగాన్ని చేస్తూ శ్రీ రాధాకృష్ణన్ ప్రజాస్వామ్య మనస్తత్వాన్ని ఇంకా మనం అలవరచుకోలేదని అన్నారు

"అభిప్రాయ భేదాలు విరోధాలుగా శత్రుత్వాలుగా మారరాదు. కోపోద్రేకమైన మాటలు హింసా చర్యలకు కారక మవుతాయి. ఓరిమి సమరస భావాన్ని విద్యార్థులు తప్పకుండా అలవర్చుకోవాలి. సంకుచిత మనస్తత్వాలు అభివృద్ధికి ఆటంకాలు వాస్తవ రూపంలో ప్రజాస్వామ్య భావంఅంతటా వెలయాలి" దేశంవిప్లవ దశలో ఉన్నదని అన్ని అడ్డంకుల అధిగమించి లభించే అవకాశాల వినియోగించుకోవాలని సలహా ఇచ్చారు వీరు

రాష్ట్రపతి నామమాత్రుడుకాదు

ప్రముఖ రాజ్యాంగ న్యాయవేత్త ఎన్.సి. ఛటర్జీ వివరణ

న్యూఢిల్లీ, డిసెం 18

రాష్ట్రపతి సామాన్యంగా మంత్రివర్గ సలహా ననుసరించి వర్తించవలసియున్నప్పటికీ ఆయన నామమాత్రపు హోదాకలిగి మంత్రివర్గము అంగీకరించిన ప్రతి విషయమునకు ఆమోదముద్ర వేయవలెననుకొనుట పొరపాటని ప్రముఖ రాజ్యాంగ న్యాయవేత్త శ్రీ ఎన్.సి ఛటర్జీ అభిప్రాయపడ్డారు.

భారతీయ న్యాయసంస్థ స్థాపకుడు, సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘ ఉపాధ్యక్షులు అయిన శ్రీ ఛటర్జీ నిన్న దిల్లీ చందు భారతీయ సమాచార కేంద్ర ఆధ్వర్యమున నిర్వహింపబడిన సమావేశంలో మాట్లాడుచు పై విధముగా అన్నారు.

మంత్రివర్గ సలహా ప్రకారం నడచుట అంటే మంత్రివర్గ నిర్ణయాలను అంగీకరించాలని అర్థంకాదని శ్రీ బి. ఎన్. రావ్ అన్న మాటలను వివరిస్తూ అన్ని పరిస్థితులలో అన్నివిషయాలను అంగీకరించాలనుటగూడ కాదని శ్రీ ఛటర్జీ అన్నారు.

రాజ్యాంత ముసాయిదా బిల్లులో రాష్ట్రపతి తనకు సంక్రమింపజేయబడిన అధికారాలలో మంత్రివర్గసలహా ననుసరించి కేంద్ర అధికారములను నిర్వహించాలని యుండినదని, యీ అవకాశం తీసివేయబడి ప్రస్తుత రాజ్యాంగ మవతరించిందని అలా చేయుట యందలి ముఖ్యోద్దేశము రాష్ట్రపతి మరియు మంత్రివర్గంమధ్య సంబంధాల విషయంలో ఒక పద్ధతినే రూపొందించుటకేనని అట్టి అవకాశమే బ్రిటిష్ రాజ్యాంగములో యుందని శ్రీ ఛటర్జీ తెలిపారు.

రాజ్యాంగము సంక్రమింపజేసిన అధికారాలకన్న రాష్ట్రపతి హెచ్చు అధికారాలను పొందునను ప్రశ్నే లేదని ఆయన అన్నారు.

ఒకవేళ మనము రాష్ట్రపతిని నామమాత్రునిగా చేసినచో జాతి విధ్వంసక శక్తులను అరికట్టి అల్ప సంఖ్యాకులకు, వెనకబడిన జాతులకు రక్షణ కల్పించు ఆయుధం బలహీనమౌతుందని ఛటర్జీ తెలిపారు.

రాజ్యాంగము నందలి కొన్ని సూత్రాలు రాష్ట్రపతికి మంత్రివర్గ ప్రమేయము లేకుండ వర్తించుటకు స్వేచ్ఛ నిచ్చుచున్నవని 370 సూత్ర ప్రకారం జమ్మూ- కాశ్మీర్ రాష్ట్ర మంత్రివర్గ సలహా ననుసరించాల్సియుందని, ఒకవేళ వారి సలహా కేంద్ర మంత్రివర్గ సలహాకు వ్యతిరేకంగాయుండే రాష్ట్రపతి స్వేచ్ఛా నిర్ణయం చేయుట తప్ప మార్గాంతరముండదని 111 సూత్రం మంత్రివర్గ సలహా లేకుండ రాష్ట్రపతికి అధికారమిస్తుందని యీసూత్రప్రకారంరాష్ట్రపతి బిల్లును తన సలహాలతో తిగి పార్లమెంటుకు పంపవచ్చని శ్రీఛటర్జీ చెప్పారు.

భారతవిలేఖరులచే నాగా ప్రాంత పర్యటన

కోహిమా, డిసెం 18

అంగామీ నాగా ప్రతినిధులిద్దరు నిన్న భారత, విదేశీ విలేఖరులు పాల్గొన్న సమావేశములో మాట్లాడుచు పోరాటము సాగించుచున్న నాగావారు ఫిజో మరియు అతని నాగా జాతీయ సంఘము భారతప్రభుత్వముతో చేసుకోగల ఒడంబడికను అంగీకరిస్తామని చెప్పారు. ఈ విలేఖరులు ప్రస్తుతము నాగా పర్వతాలను, టూయెన్‌సాంగ్ ప్రాంతాన్ని పర్యటిస్తున్నారు.

భారత ప్రభుత్వము గత జూలైలో నాగా ప్రజల సదస్సుతో చేసుకున్న రాష్ట్ర నిర్మాణ ఒడంబడికను త్రోసి పుచ్చి నాగా జాతీయ సంఘముతో నూతన ఒడంబడిక చేసికోవాలని మీ వుద్దేశమా అని ప్రశ్నించగా భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి నాగావారి విభవ్యత్ విషయమైఫిజో చేయు అంగీకారమును అనుసరిస్తామని, ఫిజో తనకు తోచినరీతి నిర్ణయం చేయవచ్చని, అట్టి నిర్ణయము తమ స్వాతంత్ర్యానికి భంగము కలిగించినా పరవాలేదని వారన్నారు

భారతవిలేఖరులచే నాగా ప్రాంత పర్యటన

కోహిమా, డిసెం 18

అంగామీ నాగా ప్రతినిధులిద్దరు నిన్న భారత, విదేశీ విలేఖరులు పాల్గొన్న సమావేశములో మాట్లాడుచు పోరాటము సాగించుచున్న నాగావారు ఫిజో మరియు అతని నాగా జాతీయ సంఘము భారతప్రభుత్వముతో చేసుకోగల ఒడంబడికను అంగీకరిస్తామని చెప్పారు. ఈ విలేఖరులు ప్రస్తుతము నాగా పర్వతాలను, టూయెన్‌సాంగ్ ప్రాంతాన్ని పర్యటిస్తున్నారు.

భారత ప్రభుత్వము గత జూలైలో నాగా ప్రజల సదస్సుతో చేసుకున్న రాష్ట్ర నిర్మాణ ఒడంబడికను త్రోసి పుచ్చి నాగా జాతీయ సంఘముతో నూతన ఒడంబడిక చేసికోవాలని మీ వుద్దేశమా అని ప్రశ్నించగా భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి నాగావారి విభవ్యత్ విషయమైఫిజో చేయు అంగీకారమును అనుసరిస్తామని, ఫిజో తనకు తోచినరీతి నిర్ణయం చేయవచ్చని, అట్టి నిర్ణయము తమ స్వాతంత్ర్యానికి భంగము కలిగించినా పరవాలేదని వారన్నారు

అమృతసరులో 162 మంది అరెస్టు

సంత్ ఫతేసింగ్ ప్రాయోపవేశం ప్రారంభం

అమృతసర్, డిసెం 18: కొత్త క్రిమినల్ లా సవరణ ఆర్డినెన్స్ ప్రకారం రాత్రి 10 గంటలవరకు అమృతసర్ లో 162 మంది అకాలీలు, అంబాలాలో ఆర్గురు అరెస్టయ్యారు. నగరంలో నిషేధాజ్ఞల్ని ధిక్కరిస్తున్న వారిని అదుపులోకితెస్తూ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

నేటి ఉదయం సంత్‌ఫతేసింగ్ నిరశన దీక్షను ప్రారంభించాడు గావున నగరంలో ఉద్రిక్తతలు పెరగకుండా ఉండటానికి పోలీసులు అకాలీల అరెస్టు చేశారు. ఫతేసింగ్ పంజాబ్ భాషా రాష్ట్ర సాధనకై ఈ దీక్షను ప్రారంభించారు.

కొత్తరూట్లకే బస్సు సర్వీసు జాతీయకరణ

ఇప్పుడున్న ప్రయివేటు ఆపరేటర్లను తొలగించవలదని ఇందోర్ సమావేశం తీర్మానం

ఇందోర్, డిసెం 18

ప్రయివేటు సర్వీసులు నడుస్తున్న రూట్లను స్వాధీనం చేసుకోవలదనీ, కొత్త రూట్లను తీసుకొని వాటిపై రవాణా జాతీయకరణ పథకాన్ని అమలుజరుపాల్సిందనీ రాష్ట్ర ప్రభుత్వాల్ని కోరుతూ అఖిలభారత ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల 12 వ సమావేశంలో తీర్మానించబడింది.

మూడురోజులుగా సాగిన యీ సమావేశం గతరాత్రి ముగిసింది.

తాము సూచించిన పద్ధతినఅయితే ప్రభుత్వం ప్రజలకు రవాణా సౌకర్యాలు ఎక్కువచేసినట్లూ అవుతుందనీ పై పెచ్చు ప్రయివేటు సర్వీసులవారి జీవనోపాధికి దెబ్బకొట్టినట్లు కాదనీ కూడా తీర్మానంలో వివరించబడింది. ఆపరేటర్లకు సరసమైన వడ్డీ రేట్లకు ఋణ సౌకర్యాలు, కల్పించేందుకు వీలుగా ఆపరేటర్ల ఫైర్-పరీక్షిత కంపెనీలకుగాని లేదా సహకార సంఘాలకుగాని ఆర్థిక సహాయంచేసే నిమిత్తం రాష్ట్రాలలో ట్రాన్స్‌పోర్టు వైనాన్స్ కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని కూడా యీ సమావేశం వారు కోరారు. ఇప్పటి రోడ్ల సక్రమ నిర్వహణకు కొత్త రోడ్ల నిర్మాణానికి డబ్బు కేటాయింపును అధికం చేయాలని మరో తీర్మానంద్వారా ప్లానింగ్ కమిషన్‌కు విజ్ఞప్తి చేయబడింది.

పైర్ కంట్రోల్ ఉత్పత్తును, అత్యవసర వస్తువుల చట్టం పరిధిలోకి తీసుకురావడం అవసరమనీ అంతవరకూ ట్రాన్స్‌పోర్టు రంగంలో ఉన్న వారందరకూ పైర్లన్నప్లయి సక్రమంగా జరిగేటట్లు చూడాలనీ కోరబడింది కూడా.

రవాణా సమస్యలకు సంబంధించిన మరికొన్ని తీర్మానాలు కూడా చేయబడ్డాయి.

కేంద్రకాంగ్రెస్ ప్రభుత్వం స్టేన్లివిల్లికి మార్పు

ప్రస్తుత నాయకుడు గిజెంగా ప్రకటన: దాన్నే తాము బలపరుస్తున్నట్లు చైనాలేఖ

పెకింగ్, డిసెం 18

స్టేన్లివిల్లిలో ఆంటోనీ గిజెంగా నాయకత్వాన ఏర్పడిన లుముంబా అనుకూల ప్రభుత్వమే న్యాయబద్ధమైన కాంగో ప్రభుత్వంగా తాము గుర్తిస్తున్నామని యీవేళ చైనా ప్రధాని చౌ ఎన్‌లై ఒక సందేశము ద్వారా గిజెంగాకు తెలిపారు.

స్టేన్లివిల్లి ప్రభుత్వాన్నే చైనా బలపరుస్తుందనికూడా చౌ పేర్కొన్నాడు.

కేంద్ర కాంగో ప్రభుత్వం లియోపాల్డువిల్లి నుండి స్టేన్లివిల్లికి మార్చబడినట్లు గిజెంగా పెకింగ్ ప్రభుత్వానికి కేబుల్ ద్వారా తెలిపినదానికి బదులు జవాబు పంపుతూ చౌ ఎన్‌లై తమ బలం ఉండగలదని హామీ ఇచ్చాడు

గిజెంగా, లుముంబా ప్రభుత్వంలో ఉప ప్రధానిగా ఉన్నాడు.

.....

నిజాం 77వ జన్మదినోత్సవాన్ని యీ నెల 20 వ తేదీన నిజాం ప్రయివేటు ట్రస్టు మాజీ సిబ్బంది యూనియన్ వారు జరుపనున్నారు. ఉదయం వారు ప్రార్థనలు జరిపి సాయంత్రం ముషీరాబాగ్ నుండి కింగ్‌కోఠికి ఊరేగింపును నిర్వహిస్తారు

ఇండియాలో భారీ ట్రాక్టర్ల ఉత్పత్తి

అమెరికన్ పారిశ్రామికుల తోడ్పాటుకో

కొత్తఢిల్లీ, డిసెం 18

భారీట్రాక్టర్ల ఉత్పత్తికై అమెరికన్‌ల సహకారంతో ఒకక్రొత్తకంపెనీ త్వరలో ఏర్పడనున్నది.

రెండు సంవత్సరాలక్రితం భారత ప్రభుత్వం మూడు రకాల క్రాలర్ ట్రాక్టర్లు 50 అశ్వశక్తిగలవి ఉత్పత్తి చేయడానికి ఒకస్కీమును ఆమోదించినది. ఒక భారతీయ సంస అమెరికన్ సహకారంతో ఈ ట్రాక్టర్ల ఉత్పత్తికి పూనుకోగలదు.

1931లో ట్రాక్టర్ల అవసరాలు దేశీ ఉత్పత్తులతోను తూర్పుఐరోపా దేశాలను. 4500 ట్రాక్టర్ల దిగుమతి చేసుకోవడంతోను పూర్తి చేసుకోబడగలవు. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ కొన్నిరకాల చిన్న ట్రాక్టర్ల పరీక్షిస్తున్నది. ఇవి సరిగా ఉన్నట్టు తేలిన పిమ్మట ఉత్పత్తి ప్రారంభించబడగలదు.

It's EASIER and BETTER TO HAVE IT DRY-CLEANED SEND IT TO FASHIONS

దేశంలో నవజీవన విధానానికి నాంది

లెఫ్టినెంట్ కర్నల్ బి. ఎల్.లైనా

కుటుంబ నియంత్రణ శాఖ డైరెక్టరు

కుటుంబనియంత్రణఅంటే జనాభా పెరుగుదలనుఅరికట్టడానికిఆదరాబాదరాగా తీసుకునే అవాంతరచర్యకాదు. కుటుంబ సంక్షేమంకోసం అవలంబించే సాంఘిక విధానం ఇది. దీనిని అనుసరిస్తే ప్రతి దంపతులూ, పిల్లలను యాదృచ్ఛికంగా కాక జ్ఞానంగా కావలసినంతమందినిమాత్రమే కావలసినప్పుడు కనడానికి అవకాశం ఏర్పడుతుంది. పిల్లలను ప్రేమానురాగాలతో తగు సౌకర్యాలు కల్పించి చక్కగా పెంచడానికి దీనివల్ల వీలు అవుతుంది కాన్పుకు కాన్పుకు మధ్య తగినంతవ్యవధి ఉంటే తల్లిఆరోగ్యం సురక్షితంగా ఉండడమే కాక, గృహం సుఖ సౌభాగ్యాలతో తులతూగుతూ ఉంటుంది. పిల్లలకు తగిన పెంపకం లభిస్తుంది. కాబట్టి ప్రతి జంట ముగ్గురు పిల్లలను మాత్రమే కనాలని నియమం పెట్టుకోవాలి.

భారతదేశంలో జనాభా శరవేగంతో పెరిగిపోతూంది. దానిని అదుపులో పెడితే తప్ప ఆర్థికాభివృద్ధికూడా అసాధ్యమైపోతుంది. ఈసమస్యా పరిష్కారానికి జరుగుతున్న ప్రయత్నాలు ఆశావహంగా ఉన్నాయి కాని ఫలితాలు కన్పించడానికి కొంత కాలం పడుతుంది. దీనితో గట్టిగా మనం కృషిసాగించవలసి ఉంటుంది.

ఇప్పటికి జరిగినకృషి

రాష్ట్రప్రణాళికా కాలంలో ముఖ్యంగాపరిశోధనపై దృష్టినికేంద్రీకరించడం జరిగింది. ద్విముఖప్రణాళికలో"సౌకర్యాలువిద్య,శిక్షణ, పరిశోధన" యీచతుష్సూత్ర కార్యక్రమాన్ని సాగించడానికి వీలుగా ప్రాతిపదిక వ్యవస్థను ఏర్పాటుచేయడానికి కృషి జరిగింది. ప్రబోధానికి. పరిశోధనకు ఎక్కువప్రాధాన్యం ఇవ్వాలని త్వరలోనే గ్రహించారు. 1956 సెప్టెంబరు 1వతేదీన కేంద్ర కుటుంబ నియంత్రణ మండలిని ఏర్పాటుచేయడం జరిగింది. క్రమంగా రాష్ట్రమండలులుకూడా ఏర్పాటైనాయి. కేంద్ర ప్రభుత్వాసహాయంతో ఇప్పుడు జిల్లాకమిటీలు కూడా ఏర్పాటుచేస్తున్నారు. ఇంచుమించు అన్నిరాష్ట్రాలలో కుటుంబ నియంత్రణాధికారులను నియమించారు. జనాభా వ్యవహారాల సలహా సంఘం. భారతీయ వైద్యపరిశోధనా మండలి శాఖాలుకు కుటుంబ నియంత్రణ వైజ్ఞానికసంఘం,క్షేత్రమూల్యాంకనకేసు పరిశోధనా సంఘం అనే మూడు నిపుణుల సంఘాలుకూడా ఇప్పుడు పనిచేస్తున్నాయి.

కొన్ని పరిశీలనలు

ప్రచారం ఎలాసాగించాలి సంతాన నిరోధం విషయంలో ప్రజల వైఖరులకు మూలహేతువులు ఏమిటి? యీ మొదలైన విషయాలను గురించి సమాచారం సేకరించడానికి పయత్నాలు జరిగాయి. తర్వాత ప్రబోధ పరిశోధనా కార్యక్రమం ప్రారంభం అయింది. ఫోర్డుఫౌండేషనువారు కమ్యూనికేషను పరిశోధన శిక్షణకు 880,000 డాలర్లు ఇచ్చారు. ప్రస్తుతం అభివృద్ధిదృష్ట్యా ప్రయోజనకరమని తేలిన ప్రబోధ పద్ధతులను అవలంబిస్తున్నారు. పరిశోధనా ఫలితాలను బట్టి వాటిని తగువిధంగా మార్పు చేయడంజరుగుతుంది. కుటుంబనియంత్రణ కార్యకర్తలు కుటుంబాలను ఉమ్మడిగాను విడివిడిగాను కలుసుకుని ప్రచారం సాగిస్తూ సమాజ సంక్షేమ కార్యకలాపాలకు తోడ్పడుతున్నారు అనే పోస్టర్లు కరపత్రాలు, ఫోల్డర్లు జారీచేస్తున్నారు. ఎన్నో ప్రదర్శనలు కూడా ఏర్పాటైనాయి. కుటుంబ నియంత్రణనుగురించిన ప్రసంగాలను ఆకాశవాణిప్రసారంచేస్తోంది ఫిల్ములు స్లయిడ్‌లు హాస్యచిత్రాలు తయారు అయాయి.

కుటుంబనియంత్రణకార్యకర్తలు

గౌరవ కుటుంబనియంత్రణ పరిశోధకులను నియమించారు. ప్రతి రాష్ట్రంలోని ప్రతిజిల్లాలోను త్వరలోనే ఒక్కొక్క ప్రబోధకుణ్ణి నియమించడం జరుగుతుంది. కుటుంబ నియంత్రణ ప్రజలకు ఆమోదయోగ్యం అయేట్టు చేయడం వీరికర్తవ్యం. సమావేశాలలోప్రసంగించడం,చర్చలు ఏర్పాటుచేయడం ప్రజలను కుటుంబ నియంత్రణకు ఉన్ముఖుల్నిగా చేయడం. ప్రజాభిప్రాయాన్ని సమాయత్త పరచడం ప్రచారంకోసం స్థానిక స్వచ్ఛంద సేవకబృందాలను ఏర్పాటు చేయడం మొదలైన కార్యకలాపాలను వీరు సాగిస్తారు. వీరుచేస్తున్న కృషి అమూల్యమైనది. ప్రాంతీయ నాయకులకోసం శిక్షణశిబిరాలను కూడాఏర్పాటుచేస్తున్నారు కుటుంబ నియంత్రణ కార్యకర్తలను తర్ఫీదు చేయడంకోసం బొంబాయిలోను రామనగరంలోను శిక్షణకేంద్రాలు ఏర్పాటుఅయినాయి.కొత్తప్రాంతీయ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు అవుతున్నాయి.

ఇక కుటుంబనియంత్రణకు సంతాన నిరోధ శస్త్ర చికిత్సలు మొదలు వివిధరకాల పద్ధతులు ప్రజల అందుబాటులోకి తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈవివిధపద్ధతులలో ఏపద్ధతిని అవలంబించాలి అనేది ఆయా దంపతుల స్వకీయనిర్ణయానికే వదిలివేయడం జరుగుతోంది. అన్ని పక్షాల వర్గాల సహకారంతో, మత రాజకీయప్రాబల్యతలేకుండా ప్రజాకార్యక్రమంగా దీనిని నిర్వహిస్తున్నారు. గర్భనిరోధక సాధనాలకు గిరాకీ అపారంగా పెరిగింది. ఇప్పుడునురుగు మాత్రలు, జెల్లీలు, తొడుగులు దేశంలోనే తయారుచేయడం ప్రారంభించారు.

కార్యక్రమ ప్రగతి

1956 లో, సుమారు 147 సంతాన నిరోధక చికిత్సాలయాలు, కుటుంబ నియంత్రణపై సలహా ఇచ్చే కొద్ది కేంద్రాలు పనిచేస్తున్నాయి. కొద్దిజిల్లాల్లో మాత్రం కుటుంబ నియంత్రణ సౌకర్యాలు ఏర్పాటై ఉన్నాయి.

కాగా 1960 సెప్టెంబరునాటికి సంతాన నిరోధక చికిత్సాలయాల సంఖ్య 1444కు పెరిగింది. 1318 ఎమ్.సి.హెచ్ కేంద్రాలు కుటుంబ నియంత్రణపయి సలహాఇవ్వడం ప్రారంభించాయి. 292 జిల్లాలలో కుటుంబ నియంత్రణ సౌకర్యాలు ఏర్పాటైనాయి. 13 వయిద్య కళాశాలలలోను, 60ఇతర శిక్షణ కేంద్రాలలోను కుటుంబ నియంత్రణ చికిత్సాలయాలు ఏర్పాటయినాయి. ఇందుకు తోడు 1589 వైద్య, ఆరోగ్య కేంద్రాలలో కుటుంబనియంత్రణ సౌకర్యాలు ఏర్పాటుచేయబడ్డాయి. అంటే మొత్తం 2862 కేంద్రాలు కుటుంబ నియంత్రణపైసలహాలుఇస్తున్నాయన్న మాట. 82,000 మంది వ్యక్తులకుశిక్షణ ఇవ్వడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలకు కుటుంబ నియంత్రణ సాధనాలు నిరంతరాయంగా సరఫరాఅయ్యేట్టు చూచుకుంటారు. గర్భనిరోధక సాధనాలను ఉచితంగాగాని, బాగాతక్కువ ఖరీదుకుగాని పంచిపెడుతున్నారు. ఆదాయం ఎంత అనే ప్రశ్నతో నిమిత్తం లేకుండా. గ్రామ ప్రాంతాలలో, తొడుగులు, జెల్లీలు, నురుగు మాత్రలు ఉచితంగాఅందరికీపంపకంచేస్తున్నారు. కుటుంబ నియంత్రణ సౌకర్యాలను వైద్య, ఆరోగ్య, సంక్షేమ కార్యక్రమాలలో అంతర్భాగంగానిర్వహించాలని సిఫార్సు చేయబడింది జాతీయ విస్తరణ సమాజ వికాస సంస్థలు దేశం అంతటా వ్యాపిస్తున్నాయి. ప్రతి జిల్లాకులోను ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంటుంది గ్రామ ప్రాంతాల్లో కుటుంబనియంత్రణ చికిత్సాకేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో సమబంధం అయిఉంటాయి.

శస్త్రచికిత్సలు

దంపతులు ఉభయులు కోరితేను, జాగ్రత్తగా పరిశీలించి ఆపరేషనుచేయవచ్చునని నిర్ధారిస్తేను సుసజ్జితమైన ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ కార్యక్రమంలోభాగంగా సంతాననిరోధక శస్త్ర చికిత్సలు చేయవచ్చునని కేంద్ర కుటుంబ నియంత్రణ మండలి సిఫార్సు చేసింది ఇందుకుగాను తమ క్రింద ఉన్న కొన్నిఆసుపత్రుల్లో ప్రభుత్వం సౌకర్యాలను పెంచింది. ఇలాంటి శస్త్ర చికిత్సలు చేయించుకునేప్రభుత్వోద్యోగులకు 6 రోజులకు మించకుండా ప్రత్యేకకాజువల్ సెలవు ఇవ్వడానికి నిర్ణయించింది ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా కేంద్రం సహాయాన్ని ఇవ్వజూపింది. ఈ శస్త్ర చికిత్సల సంఖ్య 1956 లో 7823 నుంచి 1959 లో 35,722 కి పెరిగింది. 1956 నుంచి 1960 ఆగస్టువరకు 1,05,028 శస్త్ర చికిత్సలు జరిగినట్లు అధికారికంగా తెలిసింది.

స్టెరాయిడ్‌ల వినియోగం

నోటిద్వారా లోపలికి పుచ్చుకునే గర్భనిరోధకౌషధాల మంచి చెడ్డలను నిర్ణయించడానికి ఒక నిపుణుల సంఘం ఏర్పాటై ఉంది. ఈ సంఘం గర్భనిరోధం కోసం స్టెరాయిడ్‌లు అనేఔషధాలను ప్రస్తుతం అమ్మనివ్వ కూడదని సిఫార్సు చేసింది.

భారతదేశంలోను, విదేశాలలోను జనాభా వ్యవహారాల పరిశోధనకుఒక ఫెలోషిప్ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు. జనాభా వ్యవహారాల పరిశోధన శిక్షణ కేంద్రాలు ఏర్పాటైనాయి. చికిత్సాకేంద్రాల సలహా సహాయాలతో గర్భనిరోధక సాధనాలను ఉపయోగించినట్లయితే గర్భధారణలు నూరింటికి 80 వంతులు తగ్గుతాయని పరిశీలనలవల్ల తేలింది. స్వదేశములో ఏయే కుటుంబనియంత్రణ విధానాలు ఎంతవరకు ఆమోదయోగ్యం అవుతాయి; అవి ఎంతవరకు ఫలప్రదము అవుతాయని అనేవిషయమై ఇంకా ఎంతో సమాచారాన్ని సేకరించవలసి ఉంది.

మొదటి రెండు పరిణాళికలలోను అమలు జరిగిన కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు తృతీయ పరిణాళికా కాలంలో జరుగనున్న తీవ్ర విస్తృత కృషికి నాందీ పాయమయినవి. ఇంతవరకు సాధించినఫలితాలు ప్రోత్సాహకరముగానే ఉన్నాయి. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల కృషివల్లనే కాక, ముఖ్యముగా యీ కార్యక్రమాన్ని ప్రజలు ఆమోదించడంవల్లనే యీఫలితాలు సిద్ధించాయి. కుటుంబ నియంత్రణం దేశంలో ఒక సామాన్య జీవన విధానం కావాలంటే ఇంకా ఎంతో కృషి జరుగవలసి ఉంది. ప్రజా సహకారం ఇంకా ఇనుమడించవలసి ఉంది.

.....

కుటుంబనియంత్రణ

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సందేశం

న్యూఢిల్లీ,డిసెంబరు 18

కేంద్ర రెవిన్యూ, పారఖర్చుల శాఖామంత్రి, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్నటి కుటుంబ నియంత్రణ దినోత్సవానికి క్రిందిసందేశం పంపారు

"ఏటేటా కుటుంబనియంత్రణ దినోత్సవంజరపాలనినిర్ణయించబడడం యీసంవత్సరంఆదినోత్సవం డిసెంబరు 18వతేదీన జరగడం ముదావహం. లక్ష్యాలు ప్రశంసనీయమైనవి.దినోత్సవంజయప్రదంకావాలనినాఆకాంక్ష".

శ్రీ సత్యనారాయణ్ సిన్హా సందేశం

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, శ్రీ సత్యనారాయణ్ సిన్హా కుటుంబనియంత్రణ దినోత్సవ సందర్భంగా సందేశమిస్తూయిలాఅన్నారు:

"కుటుంబ నియంత్రణ ఒక కొత్త పరిస్థితిని తట్టుకునేందుకు ఉద్దేశించబడిన కొత్తభావన. పదిమంది కొడుకులతోనూ, పదిమందికూతుళ్ళతోనూ వర్ధిల్లు అనే ఆశీర్వచనాలు భారతదేశంలో ఒకప్పుడు వినవచ్చేవి. అట్టి ఆశీర్వాదాలు కోరుకునేవారుకూడాను. ఆహారపదార్థాలు పుష్కలముగా వుంటూ, మందిబలం తక్కువగావున్న రోజులవి.

కాని, కాలం గడిచినకొద్దీ, పరిస్థితి మారింది. ఆహారోత్పత్తికన్న,పోషించవలసిన జనసంఖ్యఎక్కువయింది దేశజనాభా భారీఎత్తున పెరుగుతోంది సకాలంలో తగుచర్యలు తీసుకోకపోతే, అందరికీ తగినంత ఆహారం అందజేయలేకపోవడంవల్ల దురవస్థ సంప్రాప్తించవచ్చు.

దీనికి దీర్ఘకాలికమైన పరిష్కార మార్గాన్ని ఆలోచించాలి. ఒకవైపున ఆహారోత్పత్తిని పెంపొందించాలి. మరోవైపు కుటుంబ నియంత్రణ ప్రోత్సహించాలి. శ్రేయోరాజ్య మూలలక్ష్యాలలో ప్రజలజీవన ప్రమాణాలను పెంపొందించడం ఒకటి. కుటుంబనియంత్రణోద్యమం అందుకు దోహదం చేస్తుంది. కుటుంబ నియంత్రణ ఒక జీవితవిధానం కావాలి.

ప్రజలలో యిందుకు సంబంధించిన చైతన్యం పెంపొందిస్తూ వుండడము, దీనిని ఒక సాంఘిక బాధ్యతగా ప్రజలు గురిస్తూ వుండడం ముదావహం.

పాక్ పశ్చిమ సుహృద్భావ వారోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 18

ఐక్యరాజ్య విజ్ఞానసమితికి జెంటిల్మేజాతీయసంఘం లక్ష్యాలకనుగుణంగా, కొత్తఢిల్లీలోని అంతర్జాతీయ కేంద్రం ప్రోత్సాహంపై ఇంజనీరింగ్ కళాశాల ఉపన్యాస మందిరంలో డిసెంబరు 13నుంచి 16వరకు ప్రాక్ పశ్చిమ వారోత్సవాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించింది. ప్రాక్ పశ్చిమ దేశాలమధ్య ముఖ్యంగా భారతదేశం, అమెరికాదేశాలమధ్య సాంస్కృతిక, భావైక్యతలను ఇతోధికంగా అభివృద్ధి అయేట్టు చేయటమే యీవారోత్సవ ప్రధానోద్దేశ్యం.

13వతేదీ సాయంత్రం 5 30 గంటలకు ఆరంభమైన ప్రారంభసమావేశానికి పెక్కుమందిఅతిథులు విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులుఅధిక సంఖ్యలో హాజరయ్యారు. మద్రాసులోని అమెరికాదేశ రాయబార ప్రతినిధి డా॥ సైమన్స్ వారోత్సవాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు అధ్యక్షతవహించారు. ప్రారంభోపన్యాసంలో డా॥సైమన్స్ భారత, అమెరికాలమధ్య రాజకీయం గానూ, చారిత్రకంగానూగల సామ్యమునుగూర్చి వివరించారు. ఉపన్యాసం ముగిశాక ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన వివిధ కళాశాలల విద్యార్థులు బృందనాట్యం, గాత్ర సంగీత ప్రదర్శనలిచ్చారు. ఈసందర్భంలో శతాబ్దాలనుండి భారతదేశంలో కళ, సంస్కృతి పరిఢవిల్లుతూవుండేవో చిత్రములద్వారా తెలియజేసే ప్రదర్శనకూడ ఏర్పాటుచేశారు.

రెండవరోజు కార్యక్రమంలో "భారతదేశ సాహిత్యం", "నాకు తెలిసిన అమెరికా" అనేవిషయాలపై ప్రసంగాలు జరిగాయి. ఆతరువాత హిందుస్థానీ, కర్నాటక గాత్ర సంగీత కార్యక్రమం ఉన్నది.

మూడోరోజు ఉదయం 11-15 గంటలకు"భారతదేశచరిత్ర, సంస్కృతిలో ప్రధాన ఘట్టాలు" అనే ప్రసంగంతో విశ్వవిద్యాలయ ఆర్ట్సు కళాశాలలో ప్రారంభమై, అమెరికా చరిత్రలో ప్రధానఘట్టాలు [illegible] గంటలకుముగిసింది. ఆసాయంత్రం రెండు ప్రసంగాలు ఒకటి. "సైన్సు, వైద్యశాస్త్రాలలో భారతదేశం సాధించిన విజయాలు" అనేది. మరొకటి "సైన్స్, టెక్నాలజీ అమెరికా గడించిన విజయాలు" అనేది జరిగాయి. ఆతదుపరి బుద్ధుడు, అబ్రహాంలింకన్‌ల జీవితాలు, బోధనలు తెలిపే డాక్యుమెంటరీ చిత్రాలు రెండు ప్రదర్శించారు. విశ్వవిద్యాలయ ఆర్ట్సు, కామర్సు కళాశాల ప్రిన్సిపాల్ అభినందనాలతో వారోత్సవాలు ముగిశాయి.

ప్రధానోపాధ్యాయుల అక్కౌంట్ టెస్టు

సెకండరీ పాఠశాలలు, శిక్షణ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలకు అక్కౌంటు టెస్టు 1961 జనవరి 27, 28 వ తేదీలలో జరుగుతుంది. ఏయే కేంద్రాలలోపరీక్ష జరిగేది 1960 నవంబరు 17 వ తేదీ ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురితమైన ప్రకటనలో తెల్పబడింది. పరీక్షటైమ్ టేబిల్, సూచనలు ఆంధ్ర ప్రదేశ్ గెజెట్‌లో త్వరలో ప్రకటింపబడుతాయి.

విమాన టపారవాణా

హైదరాబాదు నుంచి బొంబాయి, ఢిల్లీలకు విమానంలో వెళ్ళే టపాలో చేర్చడానికి వీలుగా హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోని తపాలా పెట్టెలన్నింటి నుంచి 1960 డిసెంబరు 20 వ తేదీ లగాయతు మధ్యాహ్నం 12-30 గంటలు, 1-30 గంటల మధ్య ఉత్తరాలు తీసుకోబడుతాయి.

ఈఉద్యమం జయప్రదం కావాలని నా ఆకాంక్ష."

వ్యవసాయమంత్రిసందేశం

కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టరు పి. ఎస్. దేశముఖ్ కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భాన యీసందేశాన్ని జారీ చేశారు:-

భారతదేశంవంటి అసాధారణ జన సంఖ్య కలిగిన దేశంలో కుటుంబ నియంత్రణ అత్యవసరమని వేరే చెప్పనవసరం లేదు. దేశంలో జనాభా పెరుగుదలను తగు విధంగా అరికట్టినట్లయితే ఆర్థిక సమస్యలు, ముఖ్యంగా ఆహార సమస్య సులభంగా పరిష్కార సాధ్యం అవుతుంది. బాధ్యత ఎరిగి సంతానాన్ని కనడం అనేది ప్రతివారికీ ఒక సాంఘిక బాధ్యత, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నా, సౌఖ్యాన్ని పొందాలన్నా, కుటుంబ నియంత్రణం అవసరమని ప్రతి కుటుంబమూ గుర్తించాలి, కుటుంబ నియంత్రణం లక్ష్యం ఏమిటో దానివల్ల కలుగగల అపార ప్రయోజనాలేమిటో, యీఉత్సవాల ద్వారా ప్రజలు మరోసారి గుర్తుచేసుకోగలరని ఆశిస్తున్నాను.

బేగంపేట విమానాశ్రయం పోస్టాఫీసు, హైదరాబాదు ఎయిర్ సార్టింగ్ ఆఫీసుల తాలూకు తపాలా పెట్టెలను మాత్రం ఇందు నిమిత్తమై వరుసగా సా॥ 3-15 గంటలు, 8-30 గంటలకు తెరుస్తారు.

పబ్లిక్ సర్వీసు కమిషను పరీక్షలు

గ్రూపు II సర్వీసు ఉద్యోగాలకు అంటే అసిస్టెంట్ కమర్షియల్ టాక్సు ఆఫీసరు, అసిస్టెంటు లేబర్ ఇన్‌స్పెక్టర్ సహకారశాఖసబ్‌రిజిస్ట్రారు. సీనియర్ ఇన్‌స్పెక్టరు మొదలయిన ఉద్యోగాలకు లిఖిత పరీక్షలు. 1960 డిసెంబరు 19వ తేదీనుంచి 1961 జనవరి 9 వ తేదీ వరకు అనంతపురం, గుంటూరు, హైదరాబాదు రాజమండ్రి, విశాఖపట్నంలలో జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీసుకమిషన్ తెలుపుతున్నది. ఈ పరీక్షలకు హాలు టికెట్లు తగినంతముందుగానే పంపించబడినవి. అవి చేరకపోతే కమిషనుకు వ్రాయవచ్చు.

అగ్నిప్రమాదంలో ఇద్దరి మరణం

విశాఖపట్నం జిల్లా గొడ్డుపాలెం గ్రామంలో డిసెంబరు 12 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో పిరన్న అనే 80 ఏండ్ల వృద్ధుడు, 80 ఏండ్ల అతని కుమార్తె మరణించారు. 74 ఇండ్లుదగ్ధమైపోయాయి. ఈప్రమాదం వల్ల నష్టమైనఆస్తి విలువ రు. 15,850లు ఉంటుంది.

— —

ఉద్యోగులకు నగదు బహుమతులు

అమోఘంగా పనిచేసిన వారికి

న్యూఢిల్లీ, డిసెం 18

ఈ మధ్య కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె జరిగినప్పుడూ, మణిపూర్‌లో అత్యవసర పరిస్థితి యేర్పడినప్పుడూ అమోఘంగా పనిచేసినందుకు సమన్వయ (పోలీసు వైర్‌లెస్) శాఖ డైరెక్టరు కార్యాలయంలో పనిచేస్తున్న 23 మంది ఆఫీసర్లకు నిన్న ఉదయం ఆ కార్యాలయం డైరెక్టరు బ్రిగేడియర్, హెచ్. చక్రవర్తి [illegible] నగదు బహుమతులు పంచి పెట్టారు.

వారి ఉత్తమ సేవకు పరిగణనగా, కేంద్ర ప్రభుత్వం ఆ కార్యాలయం తాలూకు సంక్షేమనిధికి రూ. 2 00లు విరాళమిచ్చింది.

అన్ని రాష్ట్రాలకు చెందిన పోలీసు ఆఫీసర్లూ యీ నెల 20వ తేదీన యిక్కడ సమావేశమై పోలీసు వైర్‌లెస్ వ్యవస్థలకు సంబంధించిన [illegible] తక, పాలక విషయాలలో తాజా పరిణామాలనుగురించి చర్చలు జరుపుతారు. ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

— —

అల్జీరియాలో రెఫరెండం

సమితి అధ్వర్యంలో జరిపించేందుకు ఫ్రాన్సును ఒప్పించాలి

కొత్తఢిల్లీ, డిసెం 18

సమితి రాజకీయ సంఘం ఆమోదించిన ఆఫ్రికా-ఆసియా రాజ్యాల తీర్మానంలో పేర్కొనబడిన రీతిగా సమితి అధ్వర్యంలో అల్జీరియా రెఫరెండం జరుపుటకు ఫ్రాన్సును ఒప్పించేయాలని ఆఫ్రికా-ఆసియా సంఘటన భారతీయ సమితి నిన్న కోరినది.

ఈ సమితి అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ. ఈ మధ్య ప్రెసిడెంట్ డిగాల్ అల్జీరియా వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలునిర్దాక్షిణ్యంగా చంపబడటంపై విమర్శించినది. అల్జీరియాలో రక్తపాతం జరుగకుండా సంయుక్తరాజ్య సమితి నిరోధించాలని అచ్చట సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని ఈమె కోరినది.

— —

త్యాగరాజు సంస్మరణార్థం ప్రత్యేక తపాలబిళ్ళ

న్యూఢిల్లీ, డిసెంబరు 18

1961 జనవరి 7వ తేదీన దక్షిణ భారత వాగ్గేయకారుడు భక్తుడు అయిన త్యాగరాజు గౌరవార్థం తంతి తపాలా శాఖ వారు ప్రత్యేక తపాలా బిళ్ళను జారీచేస్తారు.

ఈ తపాలా బిళ్ళ 15 నయాపైసలది. త్యాగరాజు ఆరాధనోత్సవ సందర్భావదీనిని జారీ చేస్తున్నారు. ప్రత్యేకమైన తొలినాటికవర్లను కూడ డిపార్టుమెంటు జారీ చేస్తోంది.

ఈ సందర్భంలో ప్రత్యేకోత్సవాలు జరిగే తిరువాయ్యార్‌లోను, అన్ని తపాలా బిళ్ళల కేంద్రాలలోను తొలినాటి ముద్రలు కూడా వేస్తారు.

లఘు పరిశ్రమలకు ప్రత్యేక ఎస్టేట్‌లు

ఫలక్నుమా, దబీర్‌పూర, యాకూత్‌పూరా మున్నగుచోట్ల నెలకొల్పబడగలవని లక్ష్మణ్

హైదరాబాదు, డిసెం 17

1961 మార్చిలోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో 15 లఘుపరిశ్రమల యూనిట్లు-5 టైలరింగ్, 10 చేతి పనులు, నెలకొల్పాలను కొంటున్నది.

రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు సుల్తాన్ బజార్‌లో జరిగిన హైదరాబాద్ నగర కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ యీ అంశాన్ని వెల్లడించారు.

ప్రజలు పారిశ్రామిక తత్వాన్ని అలవర్చుకోవాలనీ, కాంగ్రెసు వాదులు ఈ కృషిలో సహకరించాలనీ శ్రీ లక్ష్మణు విజ్ఞప్తిచేశారు.

1961 జనవరి 20 నుండి ఫిబ్రవరి 15 వరకూ రాష్ట్రప్రభుత్వం మరో పారిశ్రామిక పర్యటనను ఏర్పాటు చేస్తుందన్నారు.

ఫలక్నుమా, దబీర్‌పుర, యాకుత్‌పూరలలో స్థలాన్ని స్వాధీనపర్చుకొని ప్రభుత్వ లఘుపరిశ్రమలకు ప్రత్యేకముగా పారిశ్రామిక ఎస్టేట్‌లను నెలకొల్పుతుందన్నారు.

నగర కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ బి. రాందేవ్ మంత్రికి స్వాగతం చెబుతూ ఉభయనగరాలలోని నిరుద్యోగ సమస్యకారణంగా కొందరు యువకులు సంఘ విద్రోహకచర్యలకు దిగుతున్నారన్నారు.

— —

సింధుజలాల ఒప్పందం ప్రపంచానికి గొప్ప నీతి పాఠం

దాని ఖర్చు శాంతికి పెట్టుబడి అని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుని వివరణ

న్యూయార్కు, డిసెం 15

"సింధులోయ ప్రాజెక్టు పూర్తి కావటానికి ఎంతో వ్యయ ప్రయాసలు అవసరమే అయినప్పటికీ ఈ పథకానికి ఎంత మూల్యం చెల్లించినా నష్టంలేదు. దీనికి పెట్టే పెట్టుబడి శాంతికి పెట్టేది" అని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు యాజిన్ బ్లాక్ అభిభాషించారు.

టైమ్సు పత్రిక ఆదివారం సంచికలో ప్రచురించిన ఒక వ్యాసంలో శ్రీ బ్లాక్, ఈ ప్రాజెక్టు గురించి ఇండియా-పాకిస్తానుల మధ్య ఒప్పందం సాధ్యపరచటానికి ప్రపంచ బ్యాంకు ఎట్లా తోడ్పడిందీ వివరించారు. ఈ ప్రాజెక్టు ప్రపంచానికి ఎంత ముఖ్యమైందో కూడా ఆయన ఈ వ్యాసంలో వివరించారు.

సింధు జలాల విషయమై ఇండియా పాకిస్తానుల మధ్య ఉద్రిక్తతలు ఉంటే ఎంతో ప్రమాదం. అసౌకర్య పరిస్థితి పాశ్చాత్య దేశాలలో రాజకీయ వ్యవహర్తలకు ఎంతో ఆందోళన కలిగిస్తూ ఉండేది. ప్రపంచ బ్యాంకుకు కూడా ఇది చాల ఆందోళన కలిగించింది.

"ఇది సహజమే. ఎందుకంటే ఈ వివాదం అపరిష్కృతంగా ఉన్నంత వరకు అతి ముఖ్యమైన సింధునదీ జిలాల అభివృద్ధి పథకాలకు ప్రపంచ బ్యాంకు సహాయ పడజాలదు. ఈ రెండు దేశాలు ఏటా తమ బడ్జెటులలో సగం, సగానికి పైనా సైనిక సంసిద్ధతల కోసం ఖర్చు పెట్టకొనే పరిస్థితి ఉన్నంత వరకు అవి మరే పనికిగాని ప్రపంచ బ్యాంకు వద్ద అప్పులు తీసుకొని తిరిగి చెల్లించగల స్థితిలో ఉండజాలవు" అన్నారు శ్రీ బ్లాక్.

ప్రపంచ బ్యాంకు దీర్ఘకాలం సంప్రతింపులు సాగించిన మీదట చివరకు ఈ ఒప్పందాన్ని సాధ్యమొనరించగల్గినవివరాలు ఆయన తెలిపారు. ఈ సంప్రతింపుల పర్యవసానముగా ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందమూ, ఈ పాజెక్టుకు తోడ్పడటానికి ప్రపంచ బ్యాంకుకు అమెరికా మరి ఆరు పారిశ్రామిక దేశాలకు మధ్య ఒప్పందమూ సాధ్యమైనవి.

గత సెప్టెంబరులో భారత ప్రధాన మంత్రి నెహ్రూ, పాకిస్తాను ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ సంతకాలు చేయటంతో "ఈ రెండు దేశాల మధ్య ఒక విస్తృత అధ్యాయం ముగిసి ఆశాజనకమైన మరొక అధ్యాయం ప్రారంభమైంది"

శ్రీ బ్లాక్ తన వ్యాసం ఇట్లా ముగించారు:

"ఈ ఒప్పందంలోని పథకాలను పూర్తిచేయటానికి వచ్చే పది సంవత్సరాలలో ఇంకా పైగానో కష్టపడి పని చేయవలసి ఉంటుంది ఈ కాలంలో కొన్ని సమస్యలు, నిరుత్సాహాలు ఉండవచ్చును. అయితే ఈ రెండు దేశాలు సింధుజలాల వినియోగపథకాలపై కృషి చేస్తున్నంత కాలం ఇవి రెండూ శాంతి సహకారాలతో కలిసి మెలిసి ఉంటవనటంతో సందేహంలేదు.

ఈ పథకానికి ఖర్చు అయ్యే 100 కోట్ల డాలర్లు ఈ నాటి యుద్ధాలన్న ఒక వారం రోజులకు కూడాచాలందు ఈ ధనాన్ని సింధుతీరంలో శాశ్వతంగా ఏర్పాటుకు ఖర్చు పెట్టటం అంటే మనమూ, మన భావి తరాలవారు కూడా మెచ్చుకోగల సద్వినియోగమే అవుతుంది. ఇది శాంతికి పెట్టే నుంచి ఖర్చు.

రాష్ట్రంలో ప్రజారోగ్య కార్యకలాపాలు

హైదరాబాద్, డిసెం 17

రాష్ట్రంలో 1960 సెప్టెంబరు, అక్టోబరు నెలలలో కలరా, మశూచికం అంతర్రాష్ట్రం నెలలో కంటే కొంచెం ఉధృతంగా వ్యాపించాయి. మొత్తం 84 మందికి కలరా సోకి, 41 మంది మరణించారు. మశూచికం అయిన 841 మందిలోనూ 87 మంది చనిపోయారు. అక్టోబరు నెలలో ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే 77 మందికి కలరా తగిలింది. ఆంధ్రప్రాంతంలోని దాదాపు అన్ని జిల్లాలోను యీ నెలలో మశూచికం సోకింది. ఈ రెండు నెలలలో ప్రజారోగ్యశాఖ సిబ్బంది 61,996 ప్రాథమిక టీకాలతో సహా మొత్తం 12,918 కలరా నిరోధక టీకాలు వేశారు. 66,775 మందికి వీరు తిరిగి టీకాలు వేశారు.

పౌష్టికాహార, ఆహార పరిశీలన: నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు పంచాయతీ సమితి బ్లాకులో కొత్తగా ఎన్నిక చేయబడిన గ్రామాలలో గుంటూరులోని ప్రాంతీయ పౌష్టికాహారం ఆరోగ్యాధికారిచే

సదరన్ మూవీటోన్స్ డీలక్స్ ఫిలిమ్స్‌చే సమర్పించబడినది

బాగ్దాద్ గజదొంగ

(తెలుగు)

7 వ సంయుక్త వారము.

రీగల్ — హైద్రాబాదు. శశిమహల్ — రాయ్‌చూర్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

4 వ వారము: రాజరాజేశ్వరి- వరంగల్.

మొదటి వారము.

హనుమాన్ టాకీస్ — మహబూబ్‌నగర్. శ్రీ ప్రభాత్ — నిజామాబాద్.

—వాణి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

బోధన్‌లో కేంద్ర సహకారబ్యాంక్ శాఖ

శ్రీ జి.చంద్రశేఖర్‌చే ప్రారంభం

నిజామాబాద్, డిసెం 16

నిజామాబాద్ కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ శాఖను డిసెంబర్ 10 న బోధన్‌లో సహకార సంఘముల రిజిస్ట్రార్ శ్రీ జి చంద్ర శేఖరమ్ ప్రారంభించారు.

వివిధ సంఘముల ఆధ్వర్యమున దాదాపు 500 ప్రతినిధులు పాల్గొన్న యీ ఉత్సవమునకు శ్రీ సి. పోచన్ బాలిరెడ్డి ఎం. పి. అధ్యక్షత వహించారు. సహకార గీతాలాపన తరువాత బోధన్ పురపాలకసంఘాధ్యక్షులును, నేత పారిశ్రామికుల సహకార సంఘములు, విక్రయసంఘాల అధ్యక్షులును అయిన పండిత్ శివలింగ్ సభికులకు స్వాగతం చెప్పారు. 50 ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యమున 50 గురు రిజిస్ట్రారును పుష్పమాలలతో అలంకరించారు.

నిజామాబాద్ సహకార బ్యాంక్ లిమిటెడ్ అధ్యక్షులు శ్రీ కాశీనాథ్ రావ్ ముక్‌పల్కర్ తన స్వాగతోపన్యాసములో జిల్లాయందలి బ్యాంక్ అభివృద్ధిని సహకార ఉద్యమాన్ని గురించి సంక్షిప్తముగా వివరించి శాఖను ప్రారంభించవలసిదిగా రిజిస్ట్రార్‌ను కోరారు. తర్వాత రిజిస్ట్రార్ బ్యాంక్ శాఖను ప్రారంభించారు.

ఉత్సవ సందర్భమున శ్రీ శ్రీనివాసరావు, ఎం. ఎల్. ఏ. ఉపన్యసిస్తూ బోధన్ తాలూకా రయితులకు వ్యవసాయమునకయి కావలసిన ఆర్థిక సౌకర్యములను కలిగించుటకై రిజిస్ట్రార్ సవోయపడాలని కోరారు. జనసంఖ్య అభివృద్ధి కారణముగా తాలూకాలో సహకారగృహనిర్మాణ సంఘాల అవశ్యకత యేర్పడిందని, రసాయనిక ఎరువుల పంపిణీయందు జరుగుచున్న జాప్యమును రిజిస్ట్రార్ తొలగించుటకు యత్నించాలని అన్నారు.

రైతులలో అధికోత్పత్తి వాంఛయున్నా తగు ప్రోత్సాహం లభించుట లేదని, యిపుడు పంచదార అమెరికా దేశమునకు ఎగుమతి చేయబడుచున్న కారణముగా రైతులకు తగుసహాయం అందచేయుట అవసరమని నిజాం పంచదార ఫ్యాక్టరీనుండి రైతుల న్యాయమైన కోరికలు తీర్చబడుటలేదని, వారి అవసరాలకు ఆదుకొనుట ముఖ్యమని బోధన్ ప్రాంతమున ప్యాకేజి పథకమును అమలు పరచాలని శ్రీ బాలిరెడ్డి కోరారు.

శ్రీ జి. చంద్రశేఖరం సహకార శాఖ స్నేహితుడుగా, వేదాంతిగా, మార్గదర్శిగా యెట్లు ఉపకరించునో వివరిస్తూ యేసంస్థకూడ సంపూర్ణ ఆర్థిక సహాయం కలుగజేయలేదని, రైతులు తమకు తాము సహాయం చేసుకొనుట ముఖ్యమని తెలిపారు. రయితులుతమ ఉత్పత్తి నంతయు సహకార విక్రయ సంఘాలకయినా, పంచదార ఫ్యాక్టరికైనా విక్రయించుటకయి అప్పజెప్పినచో సంపూర్ణ ఆర్థిక సహాయం గూడ లభింపజేయబడగలదని రిజిస్ట్రార్ హామీ ఇచ్చారు. రాష్ట్రమందలి ఇతర ప్రాంతాలకన్న వెనుకబడియున్న తెలంగాణకు హెచ్చు సహకారములభించాలని వారభిప్రాయపడ్డారు. వివిధ రంగాలలో సహకార సంఘాలు స్థాపించుటకు ప్రజలు ముందుకు రావాలని శ్రీ చంద్రశేఖరమ్ కాంక్షించారు. బోధన్‌లోపంచదార ఫ్యాక్టరీనిర్వహణ విషయంలో తప్పక సహకారమివ్వబడగలదని వారు రయితులకు హామీ యిచ్చారు.



మెదకుజిల్లా సంగారెడ్డిలోని కేంద్ర కోఆపరేటివ్ బ్యాంకు

ఆకాశవాణి

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళ వారం డిసెంబర్ 20

ఉ॥ 6-30 సుప్రభాత్: 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 విఠల్ రావ్ యెల్లప్పా జాదవ్: క్లారినెట్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-35 క్రికెట్ కామెంటరీ. 12-30 కార్మికులకార్యక్రమము, 1-00 విఠల్ రావ్ యెల్లప్పా జాదవ్: క్లారినెట్, 1-15 ఇ.సులోచనాదేవి: భజన్ 1.30 వాద్య గోష్ఠి, 1-50 తె-వా, 2-00 విఠల్ రావ్ యెల్లప్పా: జాదవ్ క్లారినెట్, 2-10 ఉ.వా, 2-20ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 క్రికెట్ కామెంటరీ, 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15 క్రికెట్ కామెంటరీ, 4-45 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15మరాటీ శ్రోతలకు, 7-30 సాహిత్య నందిని (విజయవాడనుండిరిలే), 7-45శ్రోతల ఉత్తరాలకు జవాబులు(ఉర్దూ), 7-50 హిందీకే ప్రముఖ కవానీ కార్: ప్రసంగము (హిందీ) రామేకుమార్, 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 లక్ష్మీ శంకర్: తుమ్రి, 8-45 విఠల్ రావ్ యెల్లప్పా జాదవ్: క్లారినెట్, 9-00 అం-వా, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30మారెళ్ళ శేషవరావు: వయొలిన్ వి. ఎస్. లక్ష్మీనారాయణ: మృదంగం, 10-00 ల క్ష్మీ శంకర్: 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హాయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86మీ(9720 కిలోసై)

మ॥ 10-35 హైదరాబాద్ ఎ వలె. 2-10వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-20 ఎస్. ఎస్. రాజు, 2-50 హైదరాబాదు ఎ వలె, 3-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 హైద్రాబాద్ ఎ వలె, 4-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ, 7-45 శాస్త్రీయ సంగీత్, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 నాదస్వరం, 9-30 హరికథ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 శిష్టు బ్రహ్మయ్యశాస్త్రి: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (హైద్రాబాద్‌నుండిరిలే), 1-00పేరంటం, 1-30 లలితసంగీతం,1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 ఎక్ సి. వసంతకోకిలం,3-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండిరిలే), 4.15 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని, 7-45 బొమ్మరిల్లు పాటలు, 8-00శిష్టు బ్రహ్మయ్యశాస్త్రి వయొలిన్, 8-30 కల్పలత. 9-00 అం.వా, 9-15 పునశ్చరణ-సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9-30 హరికథా కాలక్షేపం (హైద్రాబాద్‌నుండిరిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

షాపులపై మళ్ళీ నాగా విద్రోహుల దాడి

ఇంఫాల్, డిసెం 18

సుమారు 40 మంది నాగ తిరుగుబాటుదార్లు డిసెంబరు 12వ తేదీ రాత్రి కాడువి అనే గ్రామంలోని ఆరు షాపుల్ని కొల్లగొట్టారనీ, రు. 2,000 విలువైన సామగ్రిని తీసుకొని పోయారనీ అధికారికంగా తెలుస్తున్నది.

ఆ మరునాటి రాత్రి లాంలాగ్ బజారులో మరో 17షాపులపై దాడి జరిగింది. పోలీసులు ఆ నాగుల కొరకై అడవులలోని రహస్య స్థావరాలపై దాడి చేస్తున్నారు.

31 పైలెట్ స్కీములకు ప్లానింగ్‌కమీషన్ ఆమోదం

కొత్తఢిల్లీ డిసెం 8

గ్రామాలలోని మనుష్య శక్తి వినియోగానికి ఈసంవత్సరము వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు 31 పైలెట్ ప్రాజెక్టులను ప్రారంభించడానికి పదహారు రాష్ట్రాలనుండి అందిన ప్రతిపాదనల ప్లానింగ్ కమీషన్ అంగీకరించినది. ఒక్కొక్క జిల్లాకు పైరు. 2 లక్షలు ఖర్చు చేయబడగలదు.

మోటార్ రవాణా బిల్లు

కొత్తఢిల్లీ, డిసెం 18

మోటార్ రవాణా కార్మికుల సంక్షేమానికై లోకసభ ఒకబిల్లును [illegible] ఆమోదించినది.

ఈ బిల్లు శాసన రూపం దాల్చిన తర్వాత ఒక జమ్మూ-కాశ్మీర్‌లో మినహాయించి ఈ సంవత్సరాంతంలో అన్ని రాష్ట్రాలందు అమలు జరుగాల్సి ఉంటుంది.

విజయవాడ

హిందీ ప్రేమీమండలి

విజయవాడ, డిసెం 16

విజయవాడ హిందీ ప్రేమీమండలి సర్వసభ్య సమావేశము శ్రీ చీమలకొండ సోమేశ్వరరావు అధ్యక్షతను జరిగి నూతన కార్యనిర్వాహక వర్గమునకు ఈదిగువ సుచహారించినవారు ఏకగ్రీవముగా ఎన్నికైరి. అధ్యక్షులు: శ్రీ చీమలకొండ సోమేశ్వరరావు. హిందీ పాఠంగత్ ఉపాధ్యక్షులు: శ్రీ డాక్టర్ నోరి లక్ష్మీకాంతశాస్త్రి, శ్రీ వెంపటి శ్రీనివాసమూర్తి కార్యదర్శులు! బట్లంకిబుల్లబ్బాయి, డి. విల్హణశాస్త్రి, కోశాధ్యక్షులు: శ్రీ జి. సి. సుబ్బారావు కార్యనిర్వాహక వర్గ సభ్యులు: సర్వశ్రీ ఎల్. వి. రామరాజు, కాకరపర్తి వెంకటేశ్వర్లు, డి. ఉమా మహేశ్వరరావు, వై. మాధవరావు, ఆడివి శ్రీ కృష్ణమూర్తి, వట్రి సత్యనారాయణ, ఎమ్. వి. కృష్ణారావు, బి. వి. పి, సారథి బి. కాం., బి. సూర్యనారాయణ. దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్రకు ప్రతినిధి సభ్యులుగా ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. సర్వశ్రీ డి. విల్హణ శాస్త్రి, యు. వి. కృష్ణరాజు, నండూరి శోభనాద్యాచార్యులు, బి. సుబ్బ లక్ష్మీశాస్త్రి, ఎల్. వి. రామరాజు, అక్కిపెద్ది శ్రీనివాసరావు, కల్యాణ్ జీ ఆసారియాగాలా. శంకర్ కృష్ణమూర్తి, చాగంటి సూర్యనారాయణరావు, తాడికొండ కాశీ విశ్వనాథం.

ఎర్రబాడులో నాటక ప్రదర్శనలు

రేపాల, డిసెం 17

ఈ నెల 11వతేదీన ప్రముఖ సంఘ సేవకులు శ్రీ కోదాటి నారాయణ రావును నల్గొండ జిల్లా కాంగ్రెసు కార్యకర్తలు ఎర్రబాడు గ్రామంలో సన్మానించారు. ఈ సభకు శ్రీ కానా అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో రేపాల "గ్రామ వెలుగు నాట్యమండలి" వారు తొలకరి, కప్పలు అను నాటక ప్రదర్శన లిచ్చారు. సభకు వేలాది ప్రజలు వచ్చారు.

(ఎ. వి.)

బల్గేరియాలో కొత్తరకాల యంత్రాల ఉత్పత్తి

కొత్తఢిల్లీ డిసెంబరు 18

బల్గేరియాలో యంత్రనిర్మాణ పరిశ్రమ త్వరితగతిని పెంపొందుతూంది. ఈనాడు దేశంలో అన్నిరకాల వ్యవసాయ యంత్రాలు, లేత్‌లు, డ్రిల్స్, మీటింగ్ మెషీన్లు, డీసెల్, ఎలక్ట్రిక్ మోటార్లు ఆహారపారిశ్రామిక యంత్రాలు మొదలైనవి తయారుచేయబడుతున్నాయి.

ఈవేడాది 160 కి పైగా కొత్తరకాల యంత్రాల నిర్మాణం ప్రారంభమైంది. 500 టన్నులు రిఫ్రిజిరేటర్లు, చాలవరకు ప్లాస్టిక్‌తో చేయబడిన కొత్తగకం డైనింగ్ కార్లు. కొత్త ఎలక్ట్రిక్ రైలింజన్లు. సిలోకం వైర్లు. నిముషానికి 42,700 లిట్టర్ల కెపాసిటీ కలిగిన ఇరిగేషన్ పంపులు. కొత్తరకాల ఇంజన్లు ఎలెక్ట్రిక్ మోటార్లు మొదలైనవి తయారు చేయబడుతున్నాయి.

ఈనాడు బల్గేరియాలో 8000 రకాలకుపైగా యంత్రాలు, విద్యుత్ పారిశ్రామిక వస్తువులు, పరికరాలు తయారవుతున్నాయి.

పారచూట్లతో క్రిందికి దిగటం

చైనా స్త్రీలచే ప్రపంచ రికార్డు స్థాపన

పెకింగ్, డిసెంబరు 18

ముగ్గురు చైనీస్ స్త్రీలు పారచూట్లతో గాలిలోంచి భూమిమీదికి దిగటంలో మరొక ప్రపంచరికార్డును స్థాపించారు.

600 మీటర్ల యెత్తునుండి పగటిపూట నిర్ణీత లక్ష్యానికి దిగటములో ఇరవైఒక్క సంవత్సరాల మీయెన్, ఇరవై రెండు సంవత్సరాల చాంగ్ మిని-లానీ, హోచిన్-హువాలు యీ ప్రపంచ రికార్డును స్థాపించారు. సగటున లక్ష్యానికి 4.81 మీటర్ల దూరములో దిగారు. ఇదివరకు కా-ఎ-లియన్-చెనీ, వాంగిషు-చెనీ. చావీ చెంగ్-యింగ్ అనే ముగ్గురు చైనీస్ స్త్రీలు షుంనాన్ రాష్ట్రంలో సెప్టెంబరు 22 వ తేదీన లక్ష్యానికి 4.85 మీటర్ల దూరంలో దిగి స్థాపించిన ప్రపంచ రికార్డును మించుతున్నది.

కొత్త ప్రపంచ రికార్డును స్థాపించిన ముగ్గురిలో లక్ష్యానికి మీయెనీ 1.50 మీటర్లు.చాంగ్ మినీ-లానీ 1.74 మీటర్లు. హోచియిన్-హువా 9-70 మీటర్ల దూరంలో దిగారు.

ఈసువత్సరం చైనీస్ స్త్రీలు పారచూట్‌తో దిగటంలో ప్రపంచ రికార్డును నాలుగుసార్లు స్థాపించారు.

ఇండియాలో అల్యూమినియం ఉత్పత్తి

ప్రస్తుతం 17500 టన్నులని శ్రీ షా వివరణ

రూర్కేలా, డిసెం 18

ప్రస్తుతం మనదేశంలో రాతి వెండి ఏటా 17500 టన్నులు ఉత్పత్తి అవుతున్నది. ఇది త్వరలో పెరుగగలదు అని ఇక్కడ జరుగుతున్న "ఎకేఫ్" మెటల్స్ ఇంజనీరింగ్ సబ్ కమిటి సమావేశంలో భారత ప్రతినిధి సి. జె షా తెలిపారు. అల్యూమినియమ్ ఉత్పత్తిపై చర్చను వీరు ప్రారంభించారు. మన దేశంలో కేరళలలోను మరియు ఆసన్‌సోల్ లోనుగల రెండు అల్యూమినియమ్ ఫ్యాక్టరీలు 75 వేల టన్నుల ఉత్పత్తిని చేస్తున్నాయి. ఈ ప్రణాళికాంతానికి 90 వేల టన్నుల రాతి వెండి సాలీనా ఉత్పత్తి కావాలని ప్లానింగ్ కమిషన్ లక్ష్యాన్ని నిర్ణయించినది. హిరాకుడ్‌లో పది టన్నుల రాతివెండి ఉత్పత్తిచేయగల ఫ్యాక్టరీ స్థాపించబడినది. దీని ఉత్పత్తి శక్తి 20 వేల టన్నులకు పెంచబడగలదు, దీన్ని కలుపుకొని మనదేశంలో రాతి వెండి ఉత్పత్తి 175 వందల టన్నులు- మనకు రాతివెండి అవసరం ఏటా 41 వేల టన్నులు ఇది 1966 వరకు 90 వేల టన్నులకు గూడా అందుకోగలదు.

బహు వివాహాలు

ఉద్యోగ నియమావళికి సవరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18

వివాహ సమయంలో భర్తగానీ, భార్యగానీ బ్రతికివుండడం కారణంగా, అవివాహం చట్టప్రకారం చెల్లకపోయినప్పటికీ, అట్టి వివాహం చేసుకున్న అభ్యర్థికి ప్రభుత్వోద్యోగంలో చేరడానికి అర్హతలేదు.

వివిధ శాఖలలో ఉద్యోగ నియామక నియమావళిలో యీసవరణ చేర్చవలసిందని దేశీయాంగ మంత్రిత్వ శాఖ సూచించింది.

యు. ఎస్. పోస్టుమాస్టర్ జనరల్

పామ్‌బీచ్, డిసెం 18

యు ఎస్. అధ్యక్షునిగా ఎన్నికయిన జాన్ కెన్నడి జె. ఎడ్వర్డ్ డెను పోస్టుమాస్టర్ జనరల్‌గా నియమించారు.

డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసర్స్ ఆఫీసు,
విశాఖపట్నం-3.

టెండరు నోటీసు

ఇందు మూలముగా తెలియ బరచున దేమనగా విశాఖపట్నం జిల్లాలోని, విజయనగరమందు మహారాజా, మహారాణి, పోలీసు ఆస్పత్రులకున్నూ, అనకాపల్లి, ఎలమంచిలి, నర్సీపట్నం, అరుకు చోడవరం, చింతపల్లి, శ్రృంగవరపుకోట, అరుకువేలి, భీమునిపట్నం గవర్నమెంటు ఆస్పత్రులకున్నూ, కనితి, పెందుర్తి, సబ్బవరము, నక్కపల్లి, కోట ఉరట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకున్నూ, 1-4-61 నుంచి 31-3-62 వరకు ఒక సంవత్సరముపాటు కావలసిన ఆహార పదార్థములు, ఇతర ఆస్పత్రి సామానులు సప్లయిచేసే నిమిత్తము డూప్లికేటులో సీల్డు టెండర్లు ఆయా ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్లచే వారి ఆఫీసులో 2-1-1961 సోమవారము మ॥ 2 గం॥ వరకు తీసుకొనబడును. ఆస్పత్రికి కావల్సిన ఆహార పదార్థములు, ఇతర ఆస్పత్రి సామాన్లు ఎనిమిది వర్గములుగా విభజింపబడినవి. టెండరు పరతులు కాపీలు కావలసిన సామాన్లు షెడ్యూలు, టెండరు ఫారముల రెండు కాపీలు ఒక్కొక్క గ్రూపుకు రూ 2. రెండు రూపాయలు చెల్లించి ఆస్పత్రి మెడికల్ ఆఫీసరు నుంచి పొందవచ్చును సదరు రుసుము ప్రత్యేక చలానా ద్వారా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగానీ స్టేట్ బేంక్ ఆఫ్ ఇండియా, పట్రాంచిలోగాని ఏగవర్నమెంటు ట్రెజరీలోగానీ, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జమలో "XXVII" మెడికల్ - మిసలేనియస్ హెడ్ క్రింద చెల్లించి సదరు చలానును, టెండరు ఫారములు పొందుటకు దాఖలు చేసే దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. అమ్మిన టెండరు ఫారముల సెట్టుకు నాలుగు నయాపైసలు వంతున అమ్మకము పన్ను ఫారముల సెట్టు సప్లయిచేసే ముందు ఆస్పత్రి ఆఫీసులవద్ద నగదుగా వసూలు చేయబడును.

తే. 1-10-60 తేదీగానీ, తరువాతగానీ, పొంది తహసీలుదారుచే సంతకము చేయించిగానీ, లేదా ఒక రిజిస్టెర్డ్ ఆఫీసరువారిచే అసలు నకలు అటెస్టు చేయించిగానీ ఒక సాల్వెన్సీ సర్టిఫికేటును, ఇన్‌కమ్‌టాక్స్ సెర్టిఫికేటును, సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు నిర్ణీత ఫారములో ప్రతి టెండరుతో జతపరచవలెను.

సం. యన్. గోవిందరాజులు,
ఎం. బి. బి. యస్, ఎఫ్, ఐ. సి. యస్,
జిల్లా వైద్య శాఖాధికారి, విశాఖపట్నం.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు- ఆంధ్రప్రదేశ్

టెండర్ నోటీసు

నెం. 11/60-61

1. ఈ దిగువ సుచహారించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు శ్రీ నాగార్జున సాగర్ కుడికాల్వ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే (హిల్ కాలనీ-విజయపురి నార్తు) వారి ఆఫీసునందు ది. 1-2-61 సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

వరుస నెం.	పని పేరు	ఎర్నెస్టుమని డిపాజిట్	సెక్యూరిటి డిపాజిట్	కాల పరిమితి
	నాగార్జున సాగర్ కుడి కాల్వను యీ దిగువ సుచహారించిన రీచీలలో త్రవ్వుట.			
1.	మై 45-4ఫ-330 అ॥ నుండి మై 86-0-0 వరకు	రు. 8750	రు. 8750	12 నెలలు
2.	మై 87-0-0 నుండి మై3-0-0 వరకు	రు. 10500	రు. 14500	15 నెలలు
3.	మై53-1-0 నుండి మై54-1-0 వరకు	రు. 10700	రు. 10700	12 నెలలు
4.	మై54-1-0 నుండి మై55-0-0 వరకు	రు. 10750	రు. 10750	12 నెలలు
5.	మై55-0-0 నుండి మై56-0-0 వరకు	రు 7750	రు. 7750	12 నెలలు
6.	మై56-0-0 నుండి మై57-0-0 వరకు	రు. 6500	రు. 6500	12 నెలలు

2 ఒక్కొక్క పనికి టెండర్ ఫారము ఖరీదు సేల్సుటాక్స్‌తో సహా పన్నెండు రూపాయల ఇరువది నాలుగు నయాపైసలు.
3. టెండర్ ఫారములకు దరఖాస్తు ది. 17-1-61 లోపుగా పంపవలెను.
4. టెండర్ ఫారములు ది. 19-1-61 తరువాత ఇవ్వబడును.
5. కంట్రాక్టు ఫారము:- లంప్‌సమ్.
6. టెండర్ ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసర్ మాచర్ల వారిపేర చెల్లించి సదరు డ్రాఫ్టు టెండర్ ఫారముల దరఖాస్తులతో జతపర్చి పంపవలయును. అట్టి డ్రాఫ్టుతో జతపర్చని దరఖాస్తులు లెక్క చేయబడవు.

(సం) యన్. వి. చలపతిరావు
9-12-60
సూపరింటెండింగ్ ఇంజనీరు.

టెండరు నోటీసు

జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ గారిచే ది. 1-4-1961 నుంచి 31-3-1962 ఆర్థిక సంవత్సరమునకు, జిల్లా వైద్యశాల మరియు తాలూకా వైద్యశాలలలో భోజన సామగ్రి సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరడమైనది ఒక్కొక్క గ్రూపునకు ఒక సెట్టు ఫారమునకు రూ. 2.00 లు చొప్పున మరియు సేల్సుటాక్సు న 4 పైసలు చొప్పున జమకట్ట వలయును. ఫారమునకు 2-00 ఏ ప్రభుత్వ ట్రెజరీలోనైనా జమచేసి చలాను యీ క్రింది కార్యాలయమునకు పంపవలయును.

టెండరు ఫారములు ది. 2-1-1961 సాయంత్రం 2 గంటలలోపున యీ క్రింది కార్యాలయమునకు చేరవలయును. టెండర్లు అదే రోజు 3 గంటలకు టెండర్ల యెదుట తెరవబడును.

వివరములు యీ క్రింది కార్యాలయమునుండి తెలుసుకొనవచ్చును

డా॥ డి. తులసీదాస్
సూపరింటెండెంట్ మరియు జిల్లా వైద్యశాఖాధికారి
ప్రభుత్వ జిల్లా వైద్యశాల నల్లగొండ.

23-12-1960 శుక్రవారము ను. డి విడుదల

శాస్త్రీయమైన సంగీతములో అడుగడుగునా అద్భుత ఆశ్చర్యముల కలిగించు మహోజ్వల గాథాచిత్రము!

ఎస్. పి. పిలిమ్స్:

జాలీనోట్

దేవానంద్, మధుబాల, హెలన్, మదన్‌పురి, బిపిన్‌గుప్త మరియు ఓంప్రకాష్:

దిల్‌షాద్ — హైదరాబాద్ దీపక్‌మహల్ — హైదరాబాద్ మినర్వా — సికిందరాబాద్

మరియు రమేష్- నిజామాబాద్.

—రూపం పిక్చర్స్ విడుదల.

ఏర్‌ఫోర్స్ స్టేషన్

హైదరాబాద్

1961 ఏప్రిల్ 1నుండి 1962మార్చి 31 వరకు సంవత్సర కాలమునకు దిగువ పేర్కొనబడినకంట్రాక్టులకు ప్రభుత్వముచే అంగీకరింపబడిన కంట్రాక్టర్లనుండి భారతీయులు తరపున, ఆఫీసర్ కమాండింగ్ ఏర్ ఫోర్స్ స్టేషన్, హైదరాబాద్ వారిచే టెండర్లు కోరబడుచున్నవి.

(ఎ) ఆహార పదార్థముల సరఫరా (బి) ఏర్ మెన్స్ టేలరింగ్ సర్వీసులు (సి) బ్యారక్ అండ్ నిక్ క్వార్టర్ల వాషింగ్ సర్వీసులు (డి) ఏర్ మెన్స్ చలికాలపుదుస్తుల డ్రైక్లీనింగ్ (ఇ) ఫ్లయిట్ కేడెట్స్ టేలరింగ్ సర్వీసులు. (ఎఫ్) ఫ్లయిట్ కేడెట్స్ దుస్తుల వాషింగ్ సర్వీసులు, (జి) ఫ్లయిట్ కేడెట్స్ షూ మేకింగ్ సర్వీసులు.

పెడ్యూలుతోగల టెండరు ఫారములను స్టేషన్ సీనియర్ ఎక్విప్‌మెంట్ ఆఫీసర్ కార్యాలయమునుండి, పనిరోజులలో ఉ॥ 9-0 నుండి 11-0 గం॥ వరకు ఉచితముగా పొందవచ్చును. టెండరు దార్లు పంపించే ప్రతి టెండరుకు డిపాజిట్ పైకము రు. 100/- నగదును. స్టేషన్ సీనియర్ అకౌంటెంటు ఆఫీసరుకు చెల్లించవలెను కోరబడిన డిపాజిట్ పైకమును ఎస్. ఎ. ఒ లేక సి. డి. ఎ. (ఎ. ఎఫ్) వారికి చెల్లించకూడదు. పూర్తి చేయబడిన టెండరు ఫారములను 5 1-1-1961 వరకు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు అందజేయుచు టెండరు వెంట కోరబడిన డిపాజిట్ పైకము చెల్లించిన రసీదు మరియు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెటును జతపరుచవలెను.

టెండర్లు 5-1-1961 ఉ॥ 10-0 గం॥ హాజరయిన టెండరు దారుల సమక్షమున తెరువబడి పేర్కొనబడినరేట్లు చదివి వారికి వినిపించబడును.

DA-870(5)/60

3 రోజులు మాత్రమే

దేవదాస్

(తెలుగు)
(కొత్త ప్రింటు)

శా॥ నాగేశ్వరావు, సావిత్రి.

మినర్వా సికింద్రాబాద్.

ఆటలు: 6-0, 9-30.

ఉదయశ్రీ విడుదల.

(Nima)

ఆగిన హృదయాన్ని చేతితో స్పందింపచేసే సుశుసూత్రం

వైద్య రంగంలో గత సంవత్సరం సాధించిన విజయాలు

వైద్యశాస్త్ర పరిశోధకులు 1931 సంవత్సరంలో మానవుల ప్రాణాలు కాపాడగల చికిత్సావిధానాలు కొన్ని కనగొన్నారు.

ఆగిపోయిన మానవహృదయస్పందనాలను ఆపరేషన్‌తో పని లేకుండా తిరిగి జరిపించగల సూక్ష్మ పద్ధతి ఒకటి జాన్సన్‌హాప్కిన్స్ యూనివర్సిటీ పరిశోధకులు కనగొన్నారు. ఇది చాలా సులభమైన పద్ధతి. రోగిఎదురుకొమ్ము ఎముకను వైద్యుడు ఒక క్రమంలో కొక్కుతూఉంటే ఆగిపోయిన హృదయం మళ్ళీ కొట్టుకొంటుంది. ఇట్లా కొక్కటంవల్ల రక్తం హృదయ కోశంలోకి నెట్టబడుతుంది. అదే సమయంలో కొంత కృత్రిమ ఉచ్ఛ్వాస నిశ్వాసలు కూడా జరుగుతవి. ఇందుకు యంత్ర శ్వాససాధనం ఉంటేమంచిది. అయితే అవసరానికి అది అందుబాటులో లేనప్పుడు చేతితోనే ఈ పని చేయవచ్చు.

ముఖ్య రక్తనాళాలలో రక్తం గడ్డకట్టటంవల్ల గుండెపోటు వ్యాధి ఏటా కొన్నిలక్షలమందికి వస్తున్నది. దీనికి ఉన్న చికిత్స ఇకముందు అట్లా రక్తం చిక్కబడకుండా చేయగల ఔషధాలు మాత్రమే. అయితే ఒకసారి జబ్బు వచ్చిన తరువాత మాత్రమే ఇవిజరుగుతుంది. 1960 లో జరిగిన ఒక వైద్య సమావేశంలో డ్యూక్ యూనివర్సిటీ శాస్త్రవేత్త ఒకరు ఒక రసాయనిక పదార్థం గురించిచెప్పారు. ఇది గడ్డకట్టిన రక్తాన్ని కరగించగలదు. ధాతువులకు ఈవ్యాధివల్ల పెద్ద ప్రమాదం జరగకుండా నివారించటానికి ఈఔషధం ఉపయోగంగా కనపడుతున్నది గుండెపోటువచ్చిన రోగికి అస్వేతాలస్యం జరగకుండా ఈచికిత్స జరిగితే బహుశా ప్రాణాపాయం కూడా తప్పించవచ్చును.

పైకి ఆరోగ్యంగా ఉన్నట్టు కనపడే ఒకవ్యక్తికి గుండెజబ్బువచ్చే అవకాశం ఉన్నదీ లేనిదీ ముందుగా కనిపెట్టగల అవకాశం నిజంగా మానవకోటి పాలిటికి వరప్రసాదం వంటిదే కాగలదు. పరమాణుశక్తి సహాయంతో ఈ విషయంలో గొప్ప పురోగతి సాధించటం జరిగింది. హానికరం కానంత కొద్దిమోతాదులో రేడియో ధార్మికశక్తిని మనిషి శరీరంలోకి ఇంజక్షన్ ద్వారా పంపి రక్తంలోఅది ప్రవహిస్తూఉండగా రేడియేషన్ మాపకంద్వారా కొలుస్తారు. ఇట్లా హృదయకోశంలో రక్త ప్రవాహాన్ని కొలవటంద్వారా డాక్టర్లు వీవ్యక్తి ఆరోగ్యాన్ని ముందుముందు బాగా కాపాడగల్గుతారు. ఇటువంటి పద్ధతులను అనుసరించి చూచారు. అయితే హృదయ కోశంలో వివిధ భాగాల రక్తప్రవాహపు తీరును ఈ కాలమానాలు కావలసిన విధంగా కొలవ లేకపోయినందున ఇది ఉపయోగపడలేదు.

కాన్సర్

కాన్సర్ గురించి పరిశోధన సాగిన్న బఫెలోలోని రోజ్వెల్ పార్క్ మెమోరియల్ (అమెరికా) సంస్థ శాస్త్రవేత్తల బృందం కాన్సర్ వ్యాధిని జయించటంలో తామొక విజయం సాధించినట్టు చెప్పారు. వీరొక మందు తయారుచేశారు. రోగి ట్యూమర్ కణాలు శరీరంలోని సహజ రక్షక శక్తిని పెంపొందించే మరొక ప్రత్యేక పదార్థమూ కలిపి ఈ మందు తయారు చేశారు. మామూలు రేడియేషన్ చికిత్స, ఔషధాలు సేవించినవారికంటే ఈ మందు పుచ్చుకొన్న కాన్సర్ రోగులు రోగాన్ని బాగా నిరోధించ గలరని తేలింది. కాన్సర్ పరిశోధన రంగములో ఇది "స్వల్ప విజయం" మాత్రమే నని శాస్త్రవేత్తలు అన్నారు.

అమెరికన్ నేషనల్ కాన్సర్ పరిశోధకులాలోకరు కాన్సర్ వ్యాధికి గల అనేక కారణాలను కనుగొనే ప్రయోగం చేసింది. మానవులలో వచ్చే కణుతులలోని పదార్థం కాన్సరుకు కారణం అవుతుందని ఈమె మొదటిసారిగా చెప్పింది. ఇందులో క్రిములు ఉంటాయని, ఇవికూడా మామూలు క్రిములవంటి పనే చేస్తాయనీ ఆమె కనిపెట్టింది.

ఆరోగ్యవంతంగా ఉన్న జీవకణాలు నిముషాలలో కాన్సర్ సోకిన కణాలుగా మారిపోతాయని కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు, న్యూయార్క్‌లోని ఫ్రాన్సిస్ డెలాఫీల్డు ఆస్పత్రివారు కలిసి చేసిన ప్రయోగం వల్ల తెలుసుకొన్నారు. ఎలుక లివర్ ధాతువులను పరిశీలించి మామూలుగా ఉన్న కణాలు కాన్సర్ కణాలు అయ్యే ముందు "ప్రాథమికి" దశకు మారతాయని వీరు గ్రహించారు. ఈ దశ ఎలుక జీవితాంతం ఉండవచ్చును. చివరి కాన్సర్ దశ ప్రాప్తించినప్పుడు (అది జరిగే సమయంలో కూడా) ఒక కణం రెండు కణాలుగా విభజన అవుతుంది. ఈ విభజన కొన్ని నిమిషాలలో జరిగిపోతుంది.

జార్జిటౌన్ యూనివర్సిటీ శస్త్రవైద్యులిద్దరు ఆపరేషన్ చేసి ఒక స్త్రీ మెదడులోని రక్తనాళాలలో చిన్న ప్లాస్టిక్ గుండ్లు పెట్టారు. ఈమె మెదడులో రక్తనాళాలు చిక్కుపడి బాధపడుతున్నది. ఈ ప్లాస్టిక్ గుండ్లు ఆ చిక్కు ప్రాంతంలోకి రక్త ప్రసారాన్ని నిరోధించి అక్కడ రక్తపు ఒత్తిడి తగ్గి క్రమంగా చిక్కు విడిపోయింది. ఈ స్త్రీకి జబ్బు ఫలితంగా వచ్చిన మూగతనమూ, అంగ బలహీనత, సంగిమాట అన్నీపోయినవి.

రాకపోకలు

ప్రణాళికా శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి డిసెంబరు 17 వ తేదీ రాత్రి 9-35 గంటలకు బయలుదేరి గుంటూరు జిల్లాలో పర్యటించేందుకు తెనాలి వెళ్ళారు. ఆయన 21 వ తేదీ ఉదయం 5-50 గంటలకు హైదరాబాదుకు వస్తారు.

శ్రీరంగారెడ్డి మరల 22 వ తేదీ సాయంత్రం 4-35 గంటలకు బయలుదేరి విజయవాడ వెడతారు. అక్కడ బయలుదేరి వాల్తేరు, శ్రీకాకుళం, టీపురుపల్లి, బొబ్బిలి, పార్వతీపురం, విజయనగరంలలో పర్యటిస్తారు. 26వ తేదీఉదయం 7-20 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

ఆయన మళ్ళీ 28 వ తేదీ ఉదయం 10-5 గంటలకు బయలుదేరి విమానంలో మద్రాసు వెళుతారు అక్కడనుంచి సత్యవీడు వెడతారు. పిచటూరు, పుత్తూరు, తిరుమలై, కొత్తకోట, మదనపల్లి, చిత్తూరులలో పర్యటించి డిసెంబరు 31 వ తేదీన మద్రాసుకు వస్తారు. అక్కడనుండి జనవరి 2వ తేదీన బొంబాయి వెడతారు. 4వ తేదీవాటికి భావనగర్ చేరుకుంటారు. జనవరి 9వ తేదీ ఉదయం 9-55 గంటలను హైదరాబాదుకు తిరిగివస్తారు.

అభివృద్ధిలోపదేశాలలో యంత్రపరికరాల పరిశ్రమ

స్థాపనకు భారత ప్రభుత్వము తోడ్పడుతుంది

రూర్‌కేలా, డిసెం 18

మన దేశాన్ని మరేదేశమైనా యంత్ర పరికరాల పరిశ్రమ స్థాపనలో తోడ్పడుమంటే భారత ప్రభుత్వము అట్టి సహాయాన్ని తనకు ఈ పరిశ్రమలోగల అనుభవాన్ని అందివ్వగలదని ఎకేఫ్ లోహములు ఇంజినీరింగు ఉపసంఘ సమావేశములో భారత ప్రతినిధి ఆర్. గెజ్జి పేర్కొన్నారు. ఎకేఫ్ ప్రాంతములో యంత్ర పరికరాల పరిశ్రమ అభివృద్ధి అను అంశముపై చర్చను ప్రారంభిస్తూ ఇట్టి పరిశ్రమల అవసరము తీవ్రముగా పెరిగిపోతున్నదని వీని స్థాపనకు సమష్టి ప్రయత్నాల ఆహ్వానించడము మంచిదని అన్నారు.

[illegible]తో విశ్వవిద్యాలయ [illegible]

నిరుద్యోగం మై[illegible]

క్రీడోత్సవాలు

సికింద్రాబాదు, [illegible]

ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రొ-ఛాన్సలర్ యువరాజు ముకరంజా నిన్న సేంట్ ఆన్స్ ఉన్నత పాఠశాల వార్షిక క్రీడోత్సవాలకు అధ్యక్షత వహించారు.

క్రైస్తవ మిషనరీలు విద్యారంగంలో చేయుచున్న సేవలు ప్రశంసనీయాలని, వారి అథునాతన బోధనా పద్ధతుల వలన దేశం లాభం పొందగలదని తానాశిస్తున్నానని, విద్యార్థులు ఒకే విధమైన దుస్తుల్లో యుండుట చూస్తే జన్మ, కులవిభేదాలు లేకుండుటకు ఒక నిదర్శనంగా యుండి సంతోషం కలుగుతుందని, యువరాజు తమ అధ్యక్షోపన్యాసంలోఅన్నారు.

విజేతలైన క్రీడాకారులకు యువరాజు బహుమతి ప్రదానం చేశారు.

కివు రాష్ట్రములో మొబుటు సైనికులతో ఘర్షణ

సమితి దళాచేతుల్లో

పదిమంది కాంగ్ సైనికులమృతి

లియోపాల్డువిల్లి, డిసెం 18

కివు రాష్ట్రములోని బుకావ్ లో సమితి ఆస్ట్రేలియా దళాలకు కల్నల్ మొబుటు సైనికులు నిర్బంధించిన ఆస్ట్రియన్ వైద్య దళాన్ని విడుదల చేయించుటకు జరిపిన ఘర్షణలో సమితి సైజీరియా దళాలు కనీసము పదిమంది కాంగో సైనికులను చంపినవి, అదేసంఖ్యలో కాంగో సైనికులను గాయపరచినవి. ఈపోరాటంలో ఒక సైజీరియన్ సైనికుడు మరణించాడు, ఒక బ్రిటిషు ఆఫీసర్ తోసహా మరో నలుగురు గాయపడినారు.

నౌకాదళం పట్ల ప్రజల ఆసక్తి పెరగాలి

అడ్మిరల్ కటారి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెం 18

భారతదేశ వాణిజ్యం పెంపుదల దృష్ట్యానేమి, దురాక్రమణనుంచి దేశ రక్షణదృష్ట్యానేమి నౌకాదళం, దానిప్రాముఖ్యంపట్ల ప్రజల ఆసక్తిని పెంపొందించవలసిన అవసరమున్నదని భారత నౌకాదళ ప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి ఈ మధ్య ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుంచి చేసిన ప్రసంగంలో ఉద్ఘాటించారు. యువకులు అధికసంఖ్యలో ముందుకువచ్చి నౌకాదళంలోగాని, వాణిజ్య నౌకలలోగాని చేరి పనిచేయాలనీ దేశానికి వాస్తవిక సేవచేయడానికి ఆ రెండూ యువకులకు మంచి అవకాశాలు కల్పిస్తున్నవనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

వైస్ అడ్మిరల్ కటారి తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు.

బొంబాయి, విశాఖపట్టణం, కొచ్చిన్ లవంటి రేవు పట్టణాలలోని ప్రజలలో పెచ్చుమంది అక్కడి నౌకలను, నౌకాదళ శిక్షణ సంస్థలను చూచే వుంటారు. ప్రసంగంలో కల్లా అతిపెద్ద ద్వీపకల్పమూ, వేలాది మైళ్ల కోస్తాగలది భారత దేశం ప్రజలకు ఈ ప్రత్యేక సందేశంయొక్క ఆవశ్యకత ఏమిటని మీలో చాలమంది ఆశ్చర్య పడవచ్చు. ఒక్కొక్కప్పుడు ఈ ప్రశ్నను నేనే వేసుకుంటాను. మనదేశంలోకూడా సముద్ర తీరానికి సుదూరానగల ప్రాంతాలు అనేకం వున్నాయి. ఆధునిక రాకపోకల సౌకర్యాల దృష్ట్యా మన కోస్తా తీరానికి సులభంగా వెళ్ళే వీలు యిప్పుడు ఎక్కువగా వున్నప్పటికీ, యిప్పటికీ అనేకమంది సముద్రాన్ని చూచి వుండకపోవచ్చు.

పూర్వకాలంలో మన నావికులు విశేష దూరదేశాలకు ఏవిధంగా ప్రయాణంచేసి, సుగంధ ద్రవ్యాలను, పట్టు వస్త్రాల వ్యాపారం కొనసాగించడమేగాక మన విద్వాంసులనుకూడ చేరవేసి మన సంస్కృతిని ఏవిధంగా వ్యాప్తిలోకి తెచ్చారో మనలో కొంత మందికి బిలగా తెలుసు. పూర్వం భారతదేశంలో నిర్మించిన రకరకాల నౌకలను గురించి నౌకా నిర్మాణ కళలను గురించి సవివరమైన వర్ణనలుగల "యక్తి కల్పతరువు" అన్న సంస్కృత గ్రంథం ఒకటి వున్నట్లు ఎక్కువమందికి తెలియగు. భారత దేశంలో అనాడు [illegible] పాశ్చాత్య దేశాలలో నిర్మించిన నౌకలకంటె పెద్దవని మార్కొపోలో నికొలో కాంటీ వంటి విదేశ యాత్రికులు తమ డైరీలలో వ్రాసిన వ్రాతలుకూడా అందరికీ అందుబాటులో లేకపోవచ్చు. క్రీ. పూ 6,5 శతాబ్దాలమధ్య యువరాజు విజయ బెంగాలునుంచి సింహళానికి ప్రయాణం చేసిన నౌక 700 మంది ప్రయాణికులు సుఖంగా ప్రయాణం చేయడానికి వీలుగా వున్నదని ఒక విదేశ యాత్రికుడు పేర్కొన్నారు.

భారత నౌకాదళాధిపతిగా నాకు తెలిసిన విషయాలు వివరిస్తాను. రాయల్ నౌకాదళం కోసం బొంబాయి డాకుయార్డులో మేలురకం యుద్ధనౌకలు నిర్మించబడేవి. చరిత్ర గతినే మార్చివేసిన అనేక ప్రముఖ యుద్ధాలలో ఆ యుద్ధ నౌకలు పాల్గొని విశేష పేరు ప్రఖ్యాతులు గడించుకున్నాయి. అయినప్పటికి యీనాడు మన నౌకలలో పెచ్చుభాగం వాణిజ్య నౌకలతోసహా విదేశాలనుంచి తెచ్చుకుంటున్నాము. ఈ చారిత్రిక సత్యాలు సామాన్య విద్యార్థులకు తెలియవు. పశ్చిమ కోస్తాకు చెందిన సముద్ర యోధులను గురించి ఒక గ్రంథం రచిస్తున్నానని, ఆ గ్రంథాని కవసరమైన విషయాలన్నీ పశ్చిమదేశాల గ్రంథాలయాలనుంచి గ్రహించానని ఒక విశ్వవిద్యాలయం ప్రొఫెసరు యిటీవల నాతోచెప్పారు. అది విని నేను చాల ఆశ్చర్యపడ్డాను.

అణ్వస్త్రాలు, యితర మారణాయుధాలు విశేషంగా అభివృద్ధి చెందిన యీ సమయంలోకూడా. సంఘర్షణ అంటూ వస్తే నౌకాదళం ప్రముఖపాత్ర వహించవలసి వుంటుందని కిందటేడు ప్రసంగంలో చెప్పాను, అణ్వాయుధ ప్రయోగానికి స్థావరాల ఏర్పాటుకు సముద్ర ప్రాంత అన్వేషణ కొనసాగాలని ఒక ప్రముఖ ఫీల్డుమార్షలు, యుద్ధవీరుడూ అన్న మాటలు నేను ఉట్టంకించాను.

యుద్ధావసరాలేగాక, ఆర్థిక అవసరాల దృష్ట్యాకూడా నౌకాయాన విషయాలపట్ల మనం ఎక్కువ శ్రద్ధ వహించాలి. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం విదేశ వ్యాపారులు మనదేశంలో పెట్టుబడులు పెట్టి మన కార్మిక బలాన్ని, ముడిసరుకులను వినియోగించి వచ్చే లాభాలను తమ దేశాలకు తీసుకుపోతూ వుండేవారు. ఇప్పుడు మన వాణిజ్య సరుకులన్నింటినీ యితర దేశాలకు విదేశ నౌకలలో తీసుకు వెళ్లడంవల్ల పెద్ద మొత్తాల ధనం రవాణా కేవుక్రింద చెల్లించవలసి వస్తున్నది ఇంతకంటె కొన్ని పాత నౌకలను కొని అమెరికా వాగ్దానం చేసిన ధాన్యాన్ని వాటిలో రవాణా చేయడం చవుక అని మన ప్రభుత్వం భావించి ఆ విషయం పరిశీలిస్తున్నది.

ఇంతకీ చెప్పేదేమిటంటే మనకు చాలినన్ని నౌకలు వుండాలనీ, వాణిజ్య పెంపుదల దృష్ట్యానేమి, దురాక్రమణనుంచి దేశాన్ని రక్షించుకోడానికేమి, నౌకలు, నౌకాయానంపట్ల ప్రజలు యితోధిక శ్రద్ధ వహించాలి."

Edited Printed and Published by N. Narotham Reddy MA. for the Golkond Publication Limitd At the Golkonda Printing Prees Hyderabad

స్థానికవార్తలు

శ్రీ బి. పురుషోత్తం (ఉద్యోగి) పక్షం వహించిన హైదరాబాదు దుకాణ ఉద్యోగుల సంఘమునకు, శ్రీయుతులు తుంగ స్వామి వర్తక వ్యాపారుల (సుల్తాన్ బజార్) యాజమాన్యమునకు మధ్యనున్న తగవు నందు సలహా నివ్వవలసిదిగా 1947 పారిశ్రామిక వివాద చట్టం క్రింద కార్మిక న్యాయస్థానం కోరబడింది.

1) పురుషోత్తంను ఉద్యోగంనుండి తీసివేయుట సమంజసమా? 2) అట్లుగాకున్న అతనికి యెట్టి సహాయ మందచేయవలసి ఉంటుందో పై న్యాయస్థానం నిర్ణయించాల్సి యుంది.

.....

కర్రపారిశ్రామికులకు వేతన నిర్ణయసంఘం

2 మాసాలలో నివేదిక సమర్పణ

హైదరాబాదు, డిసెంబర్ 18

కర్రిపామాసుల నుత్పత్తి చేయు సంస్థలలో పనిచేయు కార్మికులతో చర్చలుజరిపి కనీస వేతన నిర్ణయ విషయంలో నివేదికను సమర్పించు నిమిత్తమై వాణిజ్య పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ శ్రీ బి. నరసింహారావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. ఈసంఘం రెండు మాసాలలో తమ నివేదికను సమర్పించగలదని తెలియుచున్నది.

సిర్పూరు కార్మిక వివాదం

తొలగించబడిన ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలని తీర్పు

హైదరాబాద్, డిసెం 18

సిర్పూర్ పేపర్ మిల్స్, కార్మికుల మధ్య తగవులో అల్లరులలో పాల్గొన్నారని ఉద్యోగమునుండి తీసివేయబడిన 5 గురు కార్మికులను తిరిగి ఉద్యోగంలోకి తీసికోవాలని పారిశ్రామిక ట్రిబ్యునల్ అధ్యక్షులు శ్రీ మీర్ సయాదత్ అలీఖాన్ తీర్పు నిచ్చారు.

బి. కె. జోషి, ఇమాం అలి, ఆనంద్‌రావు, గొల్లమల్లయ్య, పైకయ్య అను కార్మికులను న్యాయమైన ఆజ్ఞలను తిరస్కరిస్తూ అసత్యంగా అల్లరులు చేయుచు ఆస్తి నష్టం కలిగించారని పారిశ్రామిక ట్రిబ్యునల్ అనుమతితో 1959 అక్టోబర్ 10 న ఉద్యోగంనుండి తొలగించగా వారు ట్రిబ్యునల్ ముందు యజమానుల చర్యను ప్రశ్నిస్తూ పిటిషన్ పెట్టారు.

200 కార్మికులు పాల్గొన్న అల్లరులందు చాలాకాలంనుండి పనిచేయుచున్న 5 గురిపైనే యజమానులు చర్య తీసుకున్నారని, వారిపైగూడ ప్రత్యేకమైన నేరమేమీ ఆరోపించబడలేదని, అసభ్యవర్తన నిరూపణ లేనిది శిక్ష విధించుట సబబు కాదని తీర్మానములో పేర్కొనైనది.

ఉద్యోగము నుండి తొలగించబడిన సమయమునకు సగము వేతనమిస్తూ ఉద్యోగంనుంచి విరమణ లేకుండా 5 గురిని ఉద్యోగంలోకి తీసుకోవాలని శ్రీ సయాదత్ అలీఖాన్ తీర్పులో వివరించారు.

కంపెనీ కార్యదర్శులుగా అర్హత పొందడానికి పరీక్ష

న్యూఢిల్లీ, డిసెం 18

కంపెనీ కార్యదర్శులకు తొలి ప్రాథమిక, ఇంటర్మీడియెట్ పరీక్షలు యిదివరకు ప్రకటించినట్లు, 1961 మార్చి 1, 2, 3, 4, 6, 7 తేదీలలో గాక 1961 మార్చి 6 వ తేదీ నుంచి 11 వ తేదీవరకూ జరుగుతాయని కంపెనీ శాసన నిర్వహణశాఖ ఈవారం ఒక పత్రికాప్రకటనలో తెలియచేసింది.

ఈ పరీక్షలకు హాజరవడానికి దరఖాస్తులు పెట్టుకునేందుకు ఆఖరు తేదీ 1960 డిసెంబరు 20, ఈపరీక్షలు జరిగే కేంద్రాలలో మార్పులేదు.

బోటుప్రమాదంలో 21 మంది మృతి

ఢాకా, డిసెం 18

సీతాలాఖ్యా నదిలో మొన్న సాయంత్రం ఒక మోటార్ లాంచి మునుగడంవల్ల 21 మంది చనిపోయినారు. వీరిలో స్త్రీలు, పిల్లలు ఉన్నారు.

సైక్లింగ్ పోటీలో శ్రీ ఎం. నర్సింహారావుకు ప్రథమ స్థానం

హైదరాబాద్, డిసెంబరు 18

ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ అసోసియేషన్ అధ్వర్యమున నిన్న స్థానికంగా నిర్వహింపబడిన సీనియర్ సైక్లింగ్ పోటీలో కృష్ణాజిల్లా కంకిపాడువాస్తవ్యులు శ్రీ ఎం. నరసింహారావుపురానాపూల్ నుండి షంషాబాద్ వరకు 80 మైళ్లదూరమును 1 గంట 17 నిమిషముల 20 సెకండ్లలో పూర్తిచేసి ప్రథములుగా వచ్చారు.

షేక్ బాబులు (విజయవాడ) ద్వితీయులుగను, పాలిబండ క్లబ్‌కుచెందిన మహమ్మద్ బిన్ అహమద్ తృతీయులుగాను వచ్చారు.

ఈపోటీలలో పాల్గొన్నవారందరు మామూలు సైకిళ్ళనే వాడినారు.

20 మైళ్ల దూరము జూనియర్స్ పోటీలో ఆజంపూర ప్రాథమిక పాఠశాలకు చెందిన మహమ్మదు రహమత్ అలీ ప్రథములుగాను, మహమ్మద్ జాహీర్ (పాలిబండ క్లబ్) ద్వితీయులుగాను, పి. బాబురావు (పాలిబండ క్లబ్) తృతీయులుగాను వెగ్గారు. ప్రథములుగా వచ్చిన రాహత్ అలీ యీదూరమును 52 నిమిషముల 4 సెకండ్లలో పూర్తి చేశారు.

సీనియరు జూనియరు మరియు బాలికల సైకిలింగు పోటీలు

ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ అసోసియేషన్ వారు: ఏర్పరచిన 6 మైళ్లు 8 మైళ్ళసైక్లింగ్ పోటీలను వేలాది ప్రజలు తిలకించారు. ఇవి సీనియర్ జూనియర్ బాల బాలికలకుగాను ఏర్పరచ బడినవి.

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ పోటీలకు అధ్యక్షత వహించి గెలిచిన వారికి బహుమతుల పంచిపెట్టారు.

సీనియర్ డివిజన్‌కై ఏర్పరచబడిన 6 మైళ్ల సైక్లింగ్ సికింద్రాబాదు గాంధీ విగ్రహం నుండి ప్రారంభమైనది. రైల్వేలకు చెందిన బి. బాలయ్యగత సంవత్సర ఛాంపియన్ ఈ పోటీలో తొలినుండి అగ్రగామిగ నుండి 6 మైళ్ళను 13 నిమిషాల 3.6 సెకండ్లలో పూర్తి చేశాడు.

విజయవాడకు చెందిన షేక్ బాబులు రెండవ వారుగాను ఖలీల్ అహ్మద్ పాలిబండ మూడవ వారిగాను నెగ్గారు.

జూనియర్స్‌కై రెండవ సైక్లింగ్ పరుగు మూడు మైళ్ళది ఫతేమైదాన్ నుండి ప్రారంభమైనది మహమూద్ బిన్ అహ్మద్ పాలిబండ 6 నిమిషాల 16.2 సెకండ్లలో ప్రథమునిగానెగ్గాడు మహ్మద్ రహమత్‌అలి రెండవవాడిగాను పి. బాబురావు మూడవ వానిగా వచ్చారు.

ఇక బాలికల సైక్లింగ్ పోటీ ఆబిడ్‌రోడ్ వద్ద ప్రారంభమైనది. మిస్ సుమన్ కుమారి సూర్యపాలిబండ 9 నిమిషాల 57.6 సెకండ్లలో చార్‌మినార్ చేరుకొని ప్రథమురాలిగాను మిస్ సుధగంగా ఖేడ్కర్ రెండవ స్థానాన్ని మిస్ సరళా దీక్షిత్ మూడవ స్థానాన్ని గెల్చుకున్నారు.

ఏజన్సీప్రాంతాలలో బానిసల విముక్తికై కఠిన చర్యలు

మిల్లాంగ్, డిసెంబరు 18

ఈరాష్ట్ర సరిహద్దు యేజన్సీ అడవి మధ్యప్రాంతాలలో కొండ తెగల నాయకుల అధీనంలోనున్న బానిసలను వారి బారినుండి విముక్తి చేయుటకు కఠినచర్యలనుసరించి నిశ్చయించింది నష్టపరిహార చెల్లింపుతో యింతవరకే చాలామంది బానిసలు తమ యజమానులనుండి విముక్తిపొందారు. ఒక ప్రత్యేక ప్రాంతములో బానిసల విముక్తికై నష్టపరిహారము చెల్లించవలెనా? లేదా? అను అంశమును నిర్ణయించుటకు రాజకీయాధికారులకు మిక్కిలి స్వాతంత్ర్య మివ్వబడినది. కాని యెక్కడైనా పరిహారం చెల్లించవలసివస్తే అది నష్టపరిహారంగా కాక సంక్షేమలేక పునరావాస గ్రాంటుగా యివ్వబడుతుంది.

ఈ మధ్య షిల్లాంగ్‌లో జరిగిన నేఫా సమావేశం బానిసల విముక్తికి కొంత వ్యవధినిచ్చి ఆ వ్యవధిలో విముక్తి చేయనట్టి యజమానులను చట్ట ప్రకారం శిక్షించుటకై సలహా నిచ్చింది.

అంతర్భాగాలందు ప్రయాణించునపుడు సైనికులు బలవంతంగా వెట్టిచాకిరి చేయించుట పరిపాటైందని సైనికులు తమ సామాను మోయుటకు యెవరినీ ఒత్తిడి పెట్టకుండా స్వంత యేర్పాటు చేసుకోవాలని నేఫా సమావేశం చర్చించి ఒక నిర్ణయం చేసింది.

టిబెట్ శాందిశీకుల పునరావాస విషయమై యీ సమావేశం కొన్ని నిర్ణయాలు చేసినది. ప్రస్తుతం టిబెట్ వారు ఆవాసం కలిగియున్న ప్రాంతాలలోనే వారిని స్థిరపరిచి, కొండ తెగలవారు ఉపయోగించని సారవంత భూములను వారికి ప్రత్యేకించుటకై ఒక పథకం తయారుచేయాలని, అట్టి పథక తయారీలో స్థానికుల భావాలను దృష్టిలో నుంచుకోవాలని, నిపుణులచే భూమి పరిశీలింపబడిన తరువాతనే పథకమును అధికారులు అంగీకారమునకు పంపాలని యీ సమావేశం నిర్ణయించింది.

ఇంతవరకే ఒక వేయి టిబెట్ శాందిశీకుల పునరావాసమునకు తీరిన అధికారి ఒక పథకమును సిద్ధంచేసి అంగీకారార్థం సమర్పించాడు కాని అడవుల కొట్టుటకు, గృహనిర్మాణములకు తగు డబ్బు కావాలని ప్రత్యేకాధికారి కోరారు.

సియాంగ్ విభాగంలో 1500 శాందిశీకులకు ఆవాసం కల్పించబడింది. లోహిత్ విభాగంలో 500 శాందిశీకులకై స్థల నిర్ణయం జరిగింది. కెమాంగ్ విభాగంలో గూడ 1000 మందికై స్థలాన్వేషణ జరిగినది.

5 వ సంయుక్త వారము!

విఠల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ పూజా మహిమ

రాహత్ — చిత్ర & లక్ష్మి

ముషీరాబాదు. సికింద్రాబాదు. వరంగల్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

—పూర్ణా రిలీజ్.

4వ సంయుక్త వారము.

కృష్ణా పిక్చర్సు

దేసింగురాజు కథ

దీపక్ మహల్ — రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాదు

ఆటలు: 6-15 మరియు 9-30 గం॥

శ్రీనివాస్ పిక్చర్ ప్యాలస్ వరంగల్

(Trupix) —శ్రీ ఫిలింస్ రిలీజ్.

20 వ వారము

ఒక అందమైన పాటతో, ఆఖరి మూడు రీలులలో వచ్చిన మార్పులవల్ల ఈ చిత్రము యెక్కువ ఆకర్షణీయముగా నున్నది.

కె. ఆసిఫ్స్

మొగల్-ఎ-ఆజం

సంగీతం నౌషాద్.

ప్యాలెస్ హైదరాబాదు

నేడు 3 ఆటలు: 3-00, 6-30, 9-45 గం॥

ఔరంగాబాద్, జాల్నా, వాండేడ్, లాతూర్, నిజామాబాద్, గుల్బర్గా, రాయ్‌చూర్.

(Bahar) —తెమినీ విడుదల.

టెండరు నోటీసు

పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డు కంట్రాక్టరుల వద్ద నుండి సీలు చేసిన టెండర్లు పటన్‌చెరువువద్ద సిల్టర్ బెడ్సు (సివిల్ వర్క్) కట్టుటకు, మాంజరా వాటర్ సప్లయి స్కీము క్రింద కావలయును.

టెండరు ఫారము	ధరావతు డబ్బు	పని పూర్తిచేయు కాలము	టెండరు ఫారము మొదలగువాటి ధర	టెండరు స్వీకరింపబడు ఆఖరు తేది
K2	రూ. 550/-	6 మాసములు	రూ. 15.30	20-1-61